

అదే జోష్..!

● యుగ పురుషుడికి ఘననివాళి
● ఎన్టీఆర్‌కు ఇష్టమైన వంటలు వడ్డింపు
● రాష్ట్ర సమగ్రాభివృద్ధిపై విస్తృతంగా చర్చ
● పలు తీర్మానాలపై చర్చ
● పదిరోజుల్లో ఉక్కు ఫ్యాక్టరీ పనులు

● రెండోరోజూ వేడుకగా మహానాడు



మాట్లాడుతున్న సీఎం చంద్రబాబు

కడప నగర శివారులోని పబ్బాపురంలో నిర్వహిస్తున్న మహానాడు రెండోరోజు బుధవారం కూడా మాంచి జోష్‌లో సాగింది. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇతర నేతల ప్రసంగాలు కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపాయి. బుధవారం ఎన్టీఆర్ 102వ జయంతిని పురస్కరించుకుని యుగ పురుషుడికి సీఎం చంద్రబాబు సహా అందరూ ఘనంగా నివాళులర్పించారు. ఎన్టీఆర్ విగ్రహాన్ని వేదిక తెరపై చూపించినప్పుడల్లా గ్యాలరీలో ఉన్న పార్టీ నేతలు చప్పట్లు కొడుతూ జై ఎన్టీఆర్ అంటూ నినదించారు. ఎన్టీఆర్‌కు ఇష్టమైన వంటలను నేతలందరికీ వడ్డించారు. చంద్రబాబు ప్రసంగిస్తూ 10 రోజుల్లో కడప ఉక్కుఫ్యాక్టరీ పనులు ప్రారంభిస్తామనడంతో జిల్లా వాసుల్లో మరింత జోష్ పెరిగింది.

(కడప-ఆంధ్రజ్యోతి): మహానాడులో రెండోరోజు బుధవారం పలు అంశాలపై తీర్మానాలను ప్రవేశపెట్టి చర్చించారు.

● 10 గంటల నుంచి 10.45 వరకు సీఎం చంద్రబాబుతో సహా లోకేశ్ ఇతర నేతలు వేదికపైకి వచ్చారు. ఎన్టీఆర్ 102వ జయంతి సందర్భంగా ఎన్టీఆర్‌కు నివాళులర్పించారు. ఎన్టీఆర్‌తో తమకున్న అనుబంధాన్ని.. ఆయన సినీ రాజకీయ జీవితాన్ని అశోక్‌గజపతిరాజు, బుచ్చయ్యచౌదరి, చినరాజప్ప వివరించారు.

● 10.45కు ఎన్టీఆర్‌పై రూపొందించిన ఆర్టిఫిషియల్ వీడియోను ప్రదర్శించారు. ఎన్టీఆర్ పార్టీ స్థాపన, పేదల కోసం పెట్టిన సంక్షేమ పథకాలు. కిలో రూ.2 బియ్యం, తన వారసత్వాన్ని చంద్రబాబు కొనసాగిస్తూ హైదరాబాదులో సైబర్‌వాల్ నిర్మాణం, కార్యకర్తలతో మనవడు లోకేశ్ మమేకం కావడం, వారసత్వాన్ని చాటుకుంటున్నాడంటూ చెప్పిన నాలుగు నిమిషాల వీడియో విశేషంగా ఆకట్టుకుంది. చంద్రబాబు చెప్పే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్సీ అంటే ఇదే అంటూ వ్యాఖ్యాతగా వ్యవహరించిన మంత్రి పయ్యావుల కేశవ్ వెల్లడించారు.

● 10.50 నుంచి 11.03 వరకు చంద్రబాబు ప్రసంగం.

● 11.04కు తెలుగుజాతి విశ్వఖ్యాతిపై ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు తీర్మానాన్ని ప్రవేశపెట్టగా నన్నూరి నర్సిరెడ్డి బలపరిచారు.

● 11.25 గంటలకు 'రాష్ట్రం విధ్వంసం నుంచి పునర్నిర్మాణం వైపు అడుగులు' తీర్మానాన్ని ధూళిపాళ్ల నరేంద్ర ప్రతిపాదించగా.. ఎమ్మెల్యేలు ఎంఎస్ రాజు, పుత్తా కృష్ణచైతన్యరెడ్డి బలపరిచారు.

● 12.30కి రాష్ట్రాభివృద్ధికి కేంద్ర సహకారంపై కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తీర్మానం ప్రవేశపెట్టారు.

● 12.40 గంటలకు యువగళం పాదయాత్రలో అనుభవాలను పాదయాత్రపై రూపొందించిన పుస్తకాన్ని మంత్రి నారా లోకేశ్ సీఎం చంద్రబాబుకు అందించారు.

● 1.35 గంటలకు యోగాంధ్రప్రదేశ్‌పై ఏలూరు సాంబశివరావు తీర్మానం ప్రవేశపెట్టారు. 1.45 నుంచి 2.03 గంటల వరకు యోగాంధ్రపై చంద్రబాబు ప్రసంగించారు. ఈ సందర్భంగా యోగా ప్రాముఖ్యతపై వివరిస్తూ అందరితో ప్రాణాయామం చేయించారు.

● 2.04 గంటలకు మౌలిక సదుపాయాలతో మారనున్న ముఖచిత్రం రహదారులు, పోర్టులు, ఎయిర్‌పోర్టుల అభివృద్ధిపై ఎమ్మెల్యే గౌతు శిరీష తీర్మానం ప్రవేశపెట్టగా మూల రామాంజనేయులు ఆమోదించారు.

● 2.20కి విద్యుత్‌రంగంపై మంత్రి గొట్టిపాటి రవికుమార్ తీర్మానం ప్రవేశపెట్టగా ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, పశ్చిమ గోదావరి జిల్లా ఎస్సీసెల్ అధ్యక్షుడు చుక్కా సాయిబాబా బలపరిచారు.

● 2.51కి సమగ్ర సాగునీటి రంగంతో ఉజ్వల ప్రగతిపై మంత్రి నిమ్మల రామానాయుడు తీర్మానం ప్రవేశపెట్టగా.. ఎమ్మెల్యే జయనాగేశ్వర్‌రెడ్డి, పొలిట్‌బ్యూరో సభ్యుడు ఆర్.శ్రీనివాసరెడ్డి బలపరిచారు.

● 3.20 గంటలకు తెలంగాణ వ్యవసాయం, సాగునీటి ప్రాజెక్టులపై తెలంగాణ నేత నెల్లూరు దుర్గాప్రసాద్ తీర్మానం ప్రవేశపెట్టి చర్చ జరిపారు.

● 3.34 గంటలకు ప్రజల సంరక్షణ, శాంతిభద్రతల పరిరక్షణకు మంత్రి బీసీ జనార్ధనరెడి తీర్మానం ప్రవేశపెట్టగా ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, వీరంగి గురుమూర్తి, అధికార ప్రతినిధి మోకా ఆనంద్‌సాగర్ బలపరిచారు.

● 4.03కు సూపర్‌సిక్స్‌పై పట్టాభి తీర్మానం ప్రవేశపెట్టారు.

● 4.16కు ఎంపీ భరత్ పర్యాటక అభివృద్ధికి పటిష్ఠ చర్యలపై తీర్మానం ప్రవేశపెట్టారు.


● 4.28 గంటలకు రాజకీయ తీర్మానాన్ని కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు ప్రవేశపెట్టగా ఎం.షరీఫ్, అమర్‌నాథరెడ్డి బలపరిచారు.

● 5గంటల నుంచి జాతీయ అధ్యక్షుల ఎన్నిక ప్రకటన, ప్రమాణ స్వీకారోత్సవం, జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు ప్రసంగం, 7 గంటల దాకా సాగింది.



● ఎన్టీఆర్‌కు నివాళులర్పిస్తున్నప్పుడు గ్యాలరీలోని పార్టీ కేడరు జోహార్ ఎన్టీఆర్ అంటూ నినదించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్సీతో రూపొందించిన వీడియోలో ఎన్టీఆర్ మాట్లాడుతున్నప్పుడు గ్యాలరీలోని కేడరు అంతా గట్టిగా చప్పట్లు కొట్టారు.

● ఎన్టీఆర్ గురించి చంద్రబాబు ప్రసంగిస్తున్నప్పుడు జై బాబు జైజై బాబు.. ఎన్టీఆర్ అమర్‌హై అంటూ పెద్దఎత్తున నినాదాలు చేశారు.



● యోగాంధ్రపై చర్చ సందర్భంగా చంద్రబాబు అందరితో దీర్ఘశ్వాస తీయించారు. ఇప్పుడు ఎలా ఉంది. వత్తిడి తగ్గిందా అంటూ కార్యకర్తలను అడిగారు. మీలో ఎంతమంది యోగా నేర్చుకున్నారు. జూన్ 21న వైజాగ్‌లో ఐదు లక్షల మందితో రాష్ట్రంలో 2 లక్షల మందితో యోగాను నిర్వహిస్తున్నాం. మీరంతా పాల్గొనాలి. మీరంతా సిద్ధమేనా అంటూ చంద్రబాబు ప్రశ్నించగా సిద్ధం.. సిద్ధం అంటూ గ్యాలరీలో నుంచి చేతులెత్తారు. మీతో పాటు పైన డయాసిస్ మీద నాయకులకు అవసరం.. మీరంతా స్ట్రెస్‌లో ఉన్నారంటూ చంద్రబాబు అనడంతో వేదికపై ఉన్న నేతలతో పాటు గ్యాలరీలో ఉన్న నాయకులు నవ్వారు.

మహానాడుకు వెళ్లే దారిలో వాహనాల రద్దీ..



సైడ్‌లైట్స్ :

● రెండోరోజు మహానాడులో కూడా మాంచి జోష్ సాగింది. ప్రసంగాల సందర్భంగా గ్యాలరీలో నుంచి నేతలు చప్పట్లు కొట్టి కేకలు, విజిల్స్‌తో హర్షం వ్యక్తం చేశారు.

● వివేకా మర్డరును సాక్షి చానెల్‌లో గుండెపోటుగా ప్రసారం చేశారు. నేను కూడా అదే నమ్మా.. సాయంత్రానికి దిమ్మతిరిగే వాస్తవాలు బయటకు వచ్చాయి. నా పైన 'నారాసుర రక్తచరిత్ర' అంటూ ఫొటోలు పెట్టి కథనం వేశారు. దీన్ని మీరు ఆమోదిస్తారా అనగా... లేదు లేదంటూ బిగ్గరగా నినాదాలు చేశారు.

● తెలంగాణ నేత నర్సిరెడ్డి ప్రసంగం విశేషంగా ఆకట్టుకుంది. వేదికపై నేతలతో సహా గ్యాలరీలో ఉన్న పార్టీ నేతలు ఆసక్తిగా విన్నారు. 'మా దగ్గర ముక్కోడు పాయే, మీ దగ్గర తిక్కోడు పాయే' అంటూ అటు కేసీఆర్, ఇటు జగన్‌ను ఉద్దేశించి వ్యాఖ్యానించడంతో గ్యాలరీలో ఉన్న నాయకులతో పాటు వేదికపై ఉన్న నేతలు కిలకిలా నవ్వారు. మీవోడు ఆత్మలతో మాట్లాడుకుంటూ కాలం వెల్లబుచ్చుతున్నాడు అనడంతో చప్పట్లతో కేకలు వేశారు.

● కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు ప్రసంగం చేస్తున్నప్పుడు గ్యాలరీలో నుంచి నాయకులు చప్పట్లు కొడుతూ కేకలు వేస్తూ నినాదాలు చేశారు. 12 ఏళ్ల కిందట తెలిసి తెలియని టైంలో హైదరాబాదు మహానాడులో ప్రసంగించానని.. ఇప్పుడు చిన్నవయసులోనే కేంద్రమంత్రి అయ్యానని, దీనికి చంద్రబాబే కారణమనడంతో గ్యాలరీలో నుంచి కార్యకర్తలు పెద్దఎత్తున హర్షధ్వానాలు వ్యక్తం చేశారు. ఎన్టీఆర్ టీడీపీ స్థాపన, ఎంతోమంది బడుగులకు రాజకీయం ప్రస్థానం, అభివృద్ధి, లోకేశ్ ఐడియాలజీ గురించి వివరించినప్పుడు పెద్దఎత్తున హర్షధ్వానాలు వ్యక్తం చేశారు. ప్రసంగం అనంతరం చంద్రబాబు రామ్మోహన్‌నాయుడును హత్తుకున్నారు. చంద్రబాబుకు రామ్మోహన్‌నాయుడు పాదాభివందనం చేశారు.

● చంద్రబాబు జాతీయ అధ్యక్షుడిగా ఎన్నిక కావడం, ప్రమాణ స్వీకారోత్సవం.. ఆయన ప్రసంగానికి కేడరు హర్షధ్వానాలతో జై బాబు అంటూ కేకలు వేశారు.

● అనంతపురం జిల్లా పెనుగొండ నుంచి మహానాడుకు సైకిల్‌యాత్రలో తెలుగు తమ్ముళ్లు వచ్చారు. పెనుగొండ నియోజకవర్గం నుంచి 45 మంది మంత్రి సవిత యువసేన మూడు రోజులపాటు 200 కి.మీ. సైకిల్‌యాత్ర చేసి బుధవారం మహానాడు ప్రాంగణానికి చేరుకున్నారు. మంత్రి వారికి స్వాగతం పలికారు.



విజయదుర్గ గుడిలో మంత్రి కొల్లు రవీంద్రకు అమ్మవారి పట్టు వస్త్రాలను అందజేస్తున్న ఆలయ నిర్వాహకులు దుర్గాప్రసాద్, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి హరిప్రసాద్



దివ్యాంగుల అభిమానం

తెలుగుదేశం పార్టీపై అభిమానంతో దివ్యాంగులు సుదూర ప్రాంతం నుంచి కడపలో జరిగే మహానాడుకు చేరుకున్నారు. ప్రకాశం జిల్లా దర్శి, అనంతపురం జిల్లా నుంచి దివ్యాంగులు వారి వాహనాల్లో రెండు రోజులు ప్రయాణం చేసి మహానాడుకు చేరుకున్నారు. చూసిన వారంతా.. పార్టీపై వీరికి ఎంత ప్రేమో అని చర్చించుకున్నారు.



చంద్రబాబునాయుడుతో ఎమ్మెల్యే మాధవి, జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి



● తల్లికి వందనం పథకంలో భాగంగా ఎంత మంది పిల్లలుంటే అంత మందికి జూన్ 12న ఒక్కొక్కరికి రూ.15 వేలు ఖాతాలో వేస్తాం, మా ఆడపడుచులకు ఆగస్టు 15న ఉచిత బస్సు పథకం అమలు చేస్తాం అంటూ చంద్రబాబు ప్రకటించడంతో మహిళా కార్యకర్తలు ఒక్కసారిగా చప్పట్లు కొడుతూ జై చంద్రబాబు అంటూ కేకలు వేశారు. మహానాడుకు పురుషులతో సమానంగా మహిళలు వచ్చేలా పార్టీలో ప్రాధాన్యత కల్పిస్తామని చంద్రబాబు చెప్పడంతో మహిళలు హర్షం వ్యక్తం చేశారు.



రాజంపేటలోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న టీడీపీ రాజంపేట పార్లమెంట్ అధ్యక్షుడు చమర్తి జగన్‌మోహన్ రాజు



మహానాడు వేదికపై మంత్రులతో మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్



వైద్య శిబిరాలకు విశేష స్పందన

మహానాడులో జిల్లా వైద్య శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వైద్య శిబిరాలకు విశేష స్పందన లభించింది. మహానాడుకు హాజరైన ఆయా ప్రతినిధులు వైద్య శిబిరాలకు చేరుకుని బీపీ, షుగర్, తదితర వైద్య పరీక్షలను చేయించుకున్నారు. ప్రతినిధుల భోజనశాలలో ప్రభుత్వ వైద్యుడు డాక్టర్ వరుణ్‌కుమార్ ఆధ్వర్యంలో ఏఎన్ఎంలు, ఆశాకార్యకర్తలు వైద్యసేవలు అందించారు. పరీక్షలు చేయించుకున్న వారితో పాటు అవసరం ఉన్నవారికి ఉచితంగా పలు రకాల మందులు అందించారు.



మహానాడులో వేదికపై టీడీపీ రాజంపేట పార్లమెంట్ అధ్యక్షుడు చమర్తి జగన్‌మోహన్ రాజు



ముఖ్యమంత్రి చంద్రబాబును తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడిగా ఎన్నుకున్న సందర్భంగా చంద్రబాబుకు 10 కేజీల వెండిగద బహూకరిస్తున్న టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎస్. గోవర్ధన్ రెడ్డి



ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో రెడ్డెప్పగారి శ్రవణ్ రాజ్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస రెడ్డి, కడప ఎమ్మెల్యే మాధవి



మంత్రి నారా లోకేశ్‌తో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



చంద్రబాబునాయుడుకు దేవుని కడప వెంకటేశ్వరస్వామి జ్ఞాపికను అందజేస్తున్న కమలాపురం ఎమ్మెల్యే కృష్ణ చైతన్య రెడ్డి, జమ్మలమడుగు నియోజకవర్గ ఇన్‌చార్జ్ భూపేష్‌రెడ్డి, బద్వేల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ రితేష్ కుమార్ రెడ్డి



వేడుకలా మహానాడు

(కడప-ఆంధ్రజ్యోతి): కడప గడపలో జరుగుతున్న మహానాడు వేడుకలా జరుగుతోంది. మొదటిరోజు విజయవంతం కావడంతో రెండోరోజు కూడా నాయకులు, కార్యకర్తలు వేలాదిగా తరలివచ్చారు. మహానాడు ప్రాంగణమంతా పసుపుమయంగా మారిపోయింది.

● కడపలో పండగ వాతావరణం



కడపలో మూడు రోజుల పసుపు పండుగ వైభవంగా జరుగుతుండటం సంతోషంగా ఉంది. ఇక్కడ మహానాడు నిర్వహించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అవకాశం ఇచ్చారు. అందుకు తగ్గట్టుగానే ఏర్పాట్లు బ్రహ్మాండంగా చేశాం. మొదటిరోజు బాగా సక్సెస్ కావడంతో ముఖ్యమంత్రి కూడా అభినందించారు. రెండోరోజు కూడా అంతకు రెట్టింపుగా జరుగుతోంది. అసలైన కార్యక్రమం మూడోరోజు భారీ బహిరంగ సభ. ఈ సభను ఐదు లక్షల మందితో నిర్వహిస్తున్నాం. వైఎస్ విగ్రహాల వద్ద జెండాలు కట్టినందుకు వైసీపీ ఏదేదో మాట్లాడుతోంది. జెండాలతో కూడళ్లలో అలంకరించుకోవడం సర్వసాధారణం. అయినప్పటికీ వాటిని తొలగించాం.

- శ్రీనివాసరెడ్డి, పొలిట్‌బ్యూరో సభ్యుడు, టీడీపీ జిల్లా అధ్యక్షుడు

● వచ్చే ఎన్నికల్లో వివేకా-2 సినిమా చూపిస్తారా!



వచ్చే ఎన్నికల్లో జగన్‌మోహన్‌రెడ్డి సినిమా చూపిస్తా అంటున్నాడు. ఏ సినిమా చూపిస్తారో చెప్పాలి. మొన్న ఎన్నికల్లో వివేకా-1 సినిమా చూపించారు. వచ్చే ఎన్నికల్లో వివేకా-2 సినిమానే చూపించాలి. జగన్ వచ్చే ఎన్నికల నాటికి ఎన్నికల్లో పోటీ చేసేందుకు డిస్‌క్వాలీఫై కాకుండా చూసుకోవాలి. గాలి జనార్దన్‌రెడ్డి మాదిరి శిక్ష పడితే ఎన్నికల్లో పోటీ చేయలేరు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడే దేనికీ భయపడలేదు. ఇప్పుడు తాటాకు చప్పుళ్లకు భయపడతానని అనుకోవడం జగన్ అవివేకం.

- బీటెక్ రవి, మాజీ ఎమ్మెల్సీ, పులివెందుల టీడీపీ ఇన్‌చార్జ్

● మద్యం కుంభకోణం ముప్పై వేల కోట్ల పైనే..



ఢిల్లీ మాజీ సీఎం కేజ్రీవాల్ మద్యం స్కాం విలువ కేవలం వంద కోట్ల రూపాయలు మాత్రమే. వైసీపీ కాలంలో జరిగిన మద్యం కుంభకోణం విలువ రూ.30 వేల కోట్లకు పైనే. ఇదే విషయాన్ని విజయసాయిరెడ్డే చెప్పాడు. కూటమి ప్రభుత్వం కక్ష సాధింపులకు పాల్పడడం లేదు. అలా అయితే మేము అధికారంలోకి వచ్చిన మొదట్లోనే అరెస్టులు జరిగేవి. మద్యం స్కాంలో తప్పు చేసిన వాళ్లు ఎవరైనా వదిలి పెట్టేది లేదు. గురువారం 5 లక్షల మందితో జరగబోయే బహిరంగ సభను చూస్తే.. జగన్‌కు అర్థం అవుతుంది.. కడప టీడీపీ అడ్డా అని..

- మాజీ ఎమ్మెల్సీ దీపక్‌రెడ్డి

● యుగపురుషుడు ఎన్టీఆర్..



సినీ నాయకుడిగా ప్రస్థానం ప్రారంభించిన నందమూరి రామారావు టీడీపీని స్థాపించి 9 నెలల్లోనే ముఖ్యమంత్రి అయ్యారు. కిలో రెండు రూపాయల బియ్యం పథకంతో పాటు పట్వారీ వ్యవస్థ రద్దు.. మహిళలకు ఆస్తిలో హక్కు వంటి అనేక ప్రజా సంక్షేమ పథకాలు పెట్టి పేదల మనసులు గెలుచుకున్న యుగపురుషుడు రామారావు. కడపలో చారిత్రాత్మక మహానాడుగా నిలిచిపోతుంది.

- పట్టాభిరామ్, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్

● ఎన్టీఆర్‌కు భారతరత్న ఇవ్వాలి..



దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావుకు ఇప్పటికైనా భారతరత్న ప్రకటించాలి. తెలుగుజాతి కీర్తిప్రతిష్ఠలు ప్రపంచం నలుదిశలా చాటిన గొప్ప వ్యక్తి ఎన్టీఆర్. ఆయనకు భారతరత్న ఇవ్వాలని పది సంవత్సరాలుగా నేను డిమాండ్ చేస్తూనే ఉన్నా. ఇప్పుడు అందుకు అనువైన సమయం రానే వచ్చింది.

- బాబూరావు, మైలవరం, ఎన్టీఆర్ జిల్లా

● టీటీడీలో అవినీతి ప్రక్షాళన..

టీటీడీలో అవినీతి ప్రక్షాళన జరిగి తీరుతుంది. లడ్డూ అవినీతి కేసులో బాధ్యులందరికీ త్వరలో శిక్ష తప్పదు. హిందూ ధార్మిక వ్యవస్థపై నమ్మకం లేని అన్యమతస్తులను తొలగిస్తున్నాం. మహానాడులో లోకేశ్ మార్క్ స్పష్టంగా కనిపిస్తోంది. లోకేశ్‌కు పార్టీలో పెద్ద బాధ్యత ఇవ్వాల్సిన అవసరం ఉంది. అది వర్కింగ్ ప్రెసిడెంటా లేక ఎగ్జిక్యూటివ్ ప్రెసిడెంటా అనేది చంద్రబాబే నిర్ణయిస్తారు. మహానాడు భారీ సక్సెస్ అయింది. 20వేల మంది అనుకుంటే లక్షమంది వచ్చారు. కార్యకర్తలందరూ స్వచ్ఛందంగా తరలి వచ్చారు.



- జ్యోతుల నెహ్రూ, టీటీడీ బోర్డు సభ్యుడు, జగ్గంపేట ఎమ్మెల్యే





మహానాడులో మాట్లాడుతున్న సీఎం చంద్రబాబు నాయుడు

పసుపు జాతర



మహానాడు ప్రాంగణం వద్ద వాహనాల రద్దీ

రాయలసీమ నడిబొడ్డున ఉన్న కడపగడపలో టీడీపీ నిర్వహిస్తున్న మహానాడు జనజాతరను తలపిస్తోంది. రెండోరోజు బుధవారం సైతం వేలాదిగా తరలివచ్చిన కార్యకర్తలు, అభిమానులతో సందడి నెలకొంది. వందల కిలోమీటర్ల నుంచి యువకులు సైకిళ్లపై వచ్చి టీడీపీపై తమ అభిమానం చాటుకున్నారు. యువతులు, మహిళలు పసుపుచీరలు, పచ్చ తలపాగాలతో సందడి చేశారు. దాదాపు లక్షమందికి భోజన ఏర్పాట్లు చేశారు. 'ఆహా ఏమి రుచి.. తినరా మైమరచి' అంటూ అందరూ భోజనాలను ఆస్వాదించారు. టీడీపీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ జయంతి సందర్భంగా పలువురు రక్తదానం చేశారు. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ 'యువగళం'పాదయాత్ర అనుభవాలతో తీసుకొచ్చిన 'వాయిస్ ఆఫ్ నారా లోకేశ్' పుస్తకాన్ని నారా చంద్రబాబు ఆవిష్కరించడంతో కార్యకర్తలు కేరింతలు కొట్టారు. కడప నగరం వేలాదిగా తరలివచ్చిన కార్యకర్తలు, వాహనాలతో కిటకిటలాడింది. మధ్యాహ్నం భోజన విరామ సమయంలో ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

- కడప ఆంధ్రజ్యోతి బృందం



అనంతపురం నుంచి సైకిల్ ర్యాలీగా వచ్చిన వారితో మహిళలు

మేము విజిలేస్తే..









ప్రతినిధుల నమోదు కేంద్రం వద్ద దేవినేని ఉమామహేశ్వర్‌రావుతో పెనగలూరు కార్యకర్తలు







వాయిస్ ఆఫ్ నారా లోకేశ్ పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు



వాయిస్ ఆఫ్ నారా లోకేశ్ పుస్తకాన్ని చూస్తున్న అచ్చెన్నాయుడు



వేదికపై ఎమ్మెల్యే ఆర్.మాధవి, టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు ఆర్.శ్రీనివాసరెడ్డి

మంత్రి సవిత ఆధ్వర్యంలో అనంతపురం నుంచి కడప మహానాడుకు సైకిళ్లపై వచ్చిన టీడీపీ కార్యకర్తలు





స్వర్గీయ ఎన్టీఆర్ ఆదర్శప్రాయుడు : కలెక్టర్

కడప కలెక్టరేట్, మే 28 (ఆంధ్రజ్యోతి): నందమూరి తారకరామారావు ప్రతిఒక్కరికీ ఆదర్శప్రాయుడని కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి అన్నారు. మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ జయంతి సందర్భంగా బుధవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ సమావేశ మందిరంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రామారావు జీవితం తెలుగు ప్రజలతో ముడిపడి ఉందని, ఆయన సినిమా రంగంలోనే కాకుండా అన్ని రంగాల్లో రాణించారన్నారు. ప్రజల వద్దకు పాలన, గ్రామ రెవెన్యూ వ్యవస్థ, మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు, కిలో బియ్యం రూ.2 పథకం అమలు చేశారన్నారు. తెలుగు జాతి ఉన్నంత వరకు తెలుగు వారి గుండెల్లో ఎన్టీఆర్ చిరస్థాయిగా నిలుస్తారన్నారు. అనతికాలంలోనే ప్రభుత్వాన్ని స్థాపించి ముఖ్యమంత్రి అయిన ఘనత ఒక్క ఎన్టీఆర్‌కే సాధ్యమన్నారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అదితిసింగ్, డీఆర్వో విశ్వేశ్వరనాయుడు, సాంఘిక సంక్షేమ శాఖ డీడీ సరస్వతి, వ్యవసాయశాఖ జేడీ నాగేశ్వరరావు, డీసీఎంహెచ్ హిమదేవి, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.



మాజీ సీఎం ఎన్టీఆర్‌కు నివాళులర్పిస్తున్న కలెక్టర్ శ్రీధర్, జేసీ అదితిసింగ్ తదితరులు





మహా విందు





దళిత ద్రోహి జగన్

● మాదిగ కార్పొరేషన్ చైర్‌పర్సన్ ఉండవల్లి శ్రీదేవి



సమావేశంలో మాట్లాడుతున్న మాదిగ కార్పొరేషన్ చైర్‌పర్సన్ శ్రీదేవి

కడప ఎన్టీఆర్ సర్కిల్, మే 28 (ఆంధ్రజ్యోతి): గడిచిన ఐదేళ్లకాలంగా ఎస్సీ కార్పొరేషన్‌కు నిధులు ఇవ్వకుండా నిర్వీర్యం చేసిన దళిత ద్రోహి మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహనరెడ్డి అని మాదిగ కార్పొరేషన్ చైర్ పర్సన్ డాక్టర్ ఉండవల్లి శ్రీదేవి పేర్కొన్నారు. బుధవారం ఎస్సీ కార్పొరేషన్ కార్యాలయంలో ఆమె సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎస్సీ యాక్షన్ ప్లాన్ కింద తీసుకోవాల్సిన చర్యల గురించి సిబ్బందికి పలు సూచనలు జారీ చేశారు. ఈ ఆర్థిక సంవత్సరంలో ఎస్సీ రుణాల మంజూరుకు తక్కువ యూనిట్లు మంజూరు చేశారని.. దీని వల్ల గందరగోళ పరిస్థితి ఏర్పడిందని విలేకరులు ఆమె దృష్టికి తెచ్చారు. దీంతో ఆమె మాట్లాడుతూ కడప జిల్లాకు రూ.34 కోట్ల మేర రాయితీ రుణం అందిస్తున్నామన్నారు. 2014-19 వరకు చంద్రబాబునాయుడు ఎస్సీల కోసం ఏం చేశారు, ఆ తరువాత ప్రభుత్వ పగ్గాలు చేపట్టిన జగన్‌మోహన్‌రెడ్డి ఏం చేశారనేది ఒకసారి గమనించాలన్నారు. చంద్రబాబునాయుడు గత పాలనలో ఎన్ఎస్‌కేఎఫ్‌డీసీ, ఎన్ఎస్ఎ బీసీ ద్వారా రుణాలు మంజూరు చేశారన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో ఎన్ని రుణాలు మంజూరయ్యాయో అందరికీ తెలుసునన్నారు. రాష్ట్ర పరిస్థితులు ఎలా ఉన్నా బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం రాయితీ రుణాలు అందించి ఆ వర్గాల ప్రజలకు స్వయం ఉపాధి ద్వారా జీవనోపాధులు కల్పిస్తున్నారన్నారు. ఇప్పటి వరకు ఎస్సీల కోసం పంపిణీ చేసేందుకు జిల్లాకు వచ్చిన ట్రాక్టర్లు, ఆటోలు తదితర వాహనాలు పంపిణీ చేయకపోవడంతో తుప్పు బట్టాయని.. వాటిని లబ్ధిదారులు తీసుకునే పరిస్థితి లేదనే విషయాన్ని విలేకరులు చైర్‌పర్సన్ దృష్టికి తెచ్చారు. చెడిపోయిన వాహనాలను పూర్తిస్థాయిలో మరమ్మతులు చేయించి లబ్ధిదారులకు అందించే చర్యలు చేపడతామన్నారు. సమావేశంలో ఎస్సీ కార్పొరేషన్ ఈడి రాజ్యలక్ష్మి, మాదిగ కార్పొరేషన్ డైరెక్టరు దీప్తి, సిబ్బంది పాల్గొన్నారు.

రాయచోటి స్పెషల్ బ్రాంచి సీఐకి ఊరట

● అభియోగాలపై ప్రభుత్వం క్లీన్ చిట్

కలికిరి, మే 28 (ఆంధ్రజ్యోతి): అన్నమయ్య జిల్లా రాయచోటి స్పెషల్ బ్రాంచి విభాగంలో ఇన్‌స్పెక్టరుగా పనిచేస్తున్న ఎ.సత్యనారాయణకు పెద్ద ఊరట లభించింది. గతంలో ఆయనపై నమోదైన అభియోగాలన్నిటి నుంచి విముక్తి కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఎస్బీ సీఐ సత్యనారాయణ గతంలో మదనపల్లె తాలూకా పోలీసు స్టేషన్‌లో ఇన్‌స్పెక్టర్‌గా పనిచేసే కాలంలో 2023లో నమోదైన రెండు కేసుల్లో గంజాయికి సంబంధించిన విషయాలు నిరూపితమయ్యే విధంగా పకడ్బందీగా కేసును పటిష్టం చేయకుండా తీవ్ర నిర్లక్ష్యం, బాధ్యతారాహిత్యం వహించినట్లు ఉన్నతాధికారులు గుర్తించారు. అంతేగాకుండా నేరాల సంఖ్య కూడా బాగా పెరిగినట్లు పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించడంలో కూడా విఫలమయ్యారని తెలిపారు. వీటన్నటిపై కర్నూలు డీఐజీ ఇచ్చిన నోటీసులపై సత్యనారాయణ చేసుకున్న విన్నపాన్ని, వివరణలను డీఐజీ తోసిపుచ్చారు. అంతేగాకుండా ఆయనకు ఏడాదిపాటు ఇంక్రిమెంటులో (పీపీఐ) కోత విధించారు. దీనిపైన సత్యనారాయణ మంగళగిరిలోని ఐజీకి అప్పీలు చేసుకున్నారు. అయితే ఐజీ కూడా 2024 అక్టోబరు 3న నేర నిర్ధారణ (సెన్సూర్) ఆదేశాలు జారీ చేశారు. అనంతరం సత్యనారాయణ దీని పైన ప్రభుత్వం వద్ద రివిజన్ పిటిషన్ దాఖలు చేశారు. అన్ని విషయాలు కూలంకుషంగా పరిశీలించిన ప్రభుత్వం ఐజీ ఇచ్చిన సెన్సూర్ ఉత్తర్వులతో పాటు ఇంక్రిమెంటులో కోత (పీపీఐ)ని కూడా రద్దు చేసింది. దీంతో సీఐ సత్యనారాయణకు పెద్ద ఊరట దక్కింది. ఈ మేరకు హోంశాఖ ముఖ్య కార్యదర్శి కుమార్ విశ్వజిత్ రెండు వేర్వేరు జీవోలు జారీ చేశారు.

కడప ఆసుపత్రి పూర్వ సీఎస్ఆర్ఎంవోకు కూడా..

కడప ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో సివిల్ సర్జన్ రెసిడెంట్ మెడికల్ ఆఫీసర్ (సీఎస్ఆర్ఎంవో)గా పనిచేస్తూ రిటైరయిన డాక్టర్ ఎ.రామారావుపై వచ్చిన అభియోగాలకు సంబంధించి కూడా ఆయనకు ప్రభుత్వం ఊరట కల్పించింది. రామారావు కృష్ణా జిల్లా కంకిపాడులో పనిచేసిన కాలంలో ఆయనపై నిధుల దుర్వినియోగం, బాధ్యతల నిర్వహణలో నిర్లక్ష్యం, వైఫల్యం వంటి ఆరోపణలు నమోదయ్యాయి. ఇవన్నీ విచారణ దశలో వుండగానే ఆయన కడప ఆసుపత్రిలో పనిచేస్తూ 2024లో రిటైరయ్యారు. అనంతరం ఆయన తనపై వచ్చిన ఆరోపణలను కొట్టేయాలని కోరుతూ హైకోర్టును ఆశ్రయించారు. కోర్టులో రామారావుకు అనుకూలంగా తీర్పు వచ్చింది. దరిమిలా హైకోర్టు తీర్పును పరిశీలించిన ప్రభుత్వం ఆయనపై తదుపరి చర్యలను ఉపసంహరిస్తూ ఆరోగ్య, వైద్య శాఖ కార్యదర్శి డాక్టర్ మంజుల డి హోస్మణి బుధవారం ఆదేశాలు జారీ చేశారు.

31న క్రికెట్ క్రీడాకారుల ఎంపికలు

కడప స్పోర్ట్స్, మే 28 (ఆంధ్రజ్యోతి): నగర రిమ్స్ సమీపంలోని వైయస్ఆర్ ఏసీఏ క్రికెట్ స్టేడియంలో ఈనెల 31వ తేదీ శనివారం ఉదయం 7-30 గంటలకు అండర్-19 పురుషుల క్రీడాకారుల ఎంపికలు జరుగనున్నట్లు జిల్లా క్రికెట్ సంఘం కార్యదర్శి అవ్వారు రెడ్డి ప్రసాద్ తెలిపారు. అలాగే జూన్ 1వ తేదీ ఆదివారం అండర్-19, అండర్-15 మహిళల ఎంపికలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఆసక్తి గల క్రీడా కారులు, క్రీడాకారిణీలు ఎంపికలకు హాజరు కావాలని కోరారు. ఎంపికలకు ఔత్సాహిక క్రీడాకారులు, క్రీడాకారిణిలు ఆధార్ కార్డు జిరాక్స్, బర్త్ సర్టిఫికెట్ (ఫారం-5), పాస్ పోర్ట్‌సైజ్ ఫొటో ఒరిజినల్‌తో పాటు ఒక సెట్టు జిరాక్స్, కిట్ బ్యాగ్‌లు కూడా తెచ్చుకోవాలని సూచించారు. పురుషులు తెలుపు కలర్ డ్రస్, కిట్ బ్యాగ్‌తో రావాలన్నారు.

టీడీపీ ఫ్లెక్సీలను, జెండాలను పీకేసిన వైసీపీ

● పార్నపల్లె, నల్లపురెడ్డిపల్లె కూడళ్లలో ఘటన



ఫ్లెక్సీని కూల్చిన వైసీపీ అభిమానులు

పులివెందుల, మే 28 (ఆంధ్రజ్యోతి): టీడీపీ ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు, జెండాలను వైసీపీ నాయకులు, కార్యకర్తలు జెండాలు పీకేసి ఫ్లెక్సీలను చింపేశారు. బుధవారం మధ్యాహ్నం సమయంలో వైసీపీకి చెందిన దాదాపు 15 మంది వ్యక్తులు పులివెందుల రింగురోడ్డులోని పార్నపల్లె కూడలిలో వైఎస్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన జెండాలను పీకేశారు. అలాగే నల్లపురెడ్డిపల్లె కూడలి వద్దఫ్లెక్సీలను చించేసి వాటిని కిందపడేశారు. ఈవిషయం తెలుసుకున్న టీడీపీ కార్యకర్తలు, అభిమానులు వెంటనే పార్నపల్లె కూడలికి చేరుకొని జెండాలను మళ్లీ కట్టారు. వెంటనే కొందరు టీడీపీ కార్యకర్తలు చింపిన వారు ఎవరైన సరే ఇక్కడకు రావాలని పిలిచారు. కానీ వైసీపీకి చెందిన వారు ఎవరు అక్కడకు వెళ్లలేదు. ఈవిషయం తెలుసుకున్న డీఎస్పీ మురళీ నాయక్, రూరల్ సీఐ రమణలు ఘటన స్థలానికి చేరుకొని పరిస్థితిని పరిశీలించారు. అప్పటికే అక్కడ టీడీపీకి చెందిన పలువురు అభిమానులు, కార్యకర్తలు ఉండడంతో జరిగిన విషయాన్ని వివరించారు. దీనిపై పోలీసులు విచారణ ప్రారంభించారు. కేసు నమోదు చేసి ఈచర్యకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని డీఎస్పీ తెలిపారు.



నల్లపురెడ్డిపల్లె కూడలి వద్ద పరిశీలిస్తున్న డీఎస్పీ

రెచ్చగొడితే తీవ్ర పరిణామాలు.. బీటెక్ రవి



మాట్లాడుతున్న బీటెక్ రవి

పులివెందుల, మే 28 (ఆంధ్రజ్యోతి): ప్రశాంతంగా ఉన్న పులివెందుల వాతావరణాన్ని పాడు చేయొద్దని... రెచ్చగొడితే తీవ్రపరిణామాలు చవి చూడాల్సి వస్తుందని పులివెందుల నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్సీ మారెడ్డి రవీంద్ర నాథరెడ్డి (బీటెక్ రవి) పేర్కొన్నారు. పులివెందులలో పార్నపల్లె, నల్లపురెడ్డిపల్లె రింగురోడ్డు కూడలిలో టీడీపీ జెండాలను, ఫ్లెక్సీలను వైసీపీ కార్యకర్తలు చించేసిన విషయమై బీటెక్ రవి ఈ మేరకు ఒక వీడియో విడుదల చేశారు. ఇందులో పులివెందులలో అనేక చోట్ల వైఎస్ విగ్రహాలను ఏర్పాటు చేశారన్నారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా కడపలో జరుగుతున్న మహానాడు కార్యక్రమానికి అనంతపురం జిల్లా నుంచి వస్తున్న వారికి భోజనాల ఏర్పాటు తదతర కార్యక్రమాలు చేపట్టామన్నారు. ఇందులో భాగంగా నాలుగు చోట్ల వైఎస్ విగ్రహాలకు తగలకుండా జెండాలు ఏర్పాటు చేశామన్నారు. ఈ జెండాలను బుధవారం మధ్యాహ్నం దాదాపు 15 మంది జెండాలు పీకేసి, ఫ్లెక్సీలు చించేసి కాళ్లతో తొక్కడం చేశారన్నారు. ఇలా చేయడం ఎంత వరకు సబబు అని పులివెందుల ప్రజలు ఆలోచించాలన్నారు. ఊరికే ఉంటే రెచ్చగొట్టేవి చేయొద్దన్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే పనులు చేస్తే చర్యలు తప్పవన్నారు. ఇప్పటి వరకు కక్షసాధింపు చర్యలకు పాల్పడలేదన్నారు. మా గ్రామంలో మా చిన్నాన్నను చంపిన వారితో కూడా మేము కలిసి ఉన్నామన్నారు. జెండాలు పీకిన విషయమై తీవ్రంగా హెచ్చరిస్తున్నా అన్నారు. మీకు నిజంగా పౌరుషం, చీము నెత్తురు వైఎస్‌పై అభిమానం ఉంటే వైఎస్ తమ్ముడు వివేకానందరెడ్డిని చంపారనే అభియోగాలు ఎదుర్కొంటున్న వారిని చొక్కాపట్టుకొని నిలదీయాలన్నారు. వైఎస్ అంటే మీకంటే మాకే అభిమానం ఎక్కువ అన్నారు. ప్రశాంతంగా ఉన్న వాతావరణాన్ని పాడు చేయొద్దన్నారు.

రాయలసీమ అభివృద్ధి గురించి... మహానాడులో ఒక్క మాట మాట్లాడలేదు



మాట్లాడుతున్న ఎంపీ అవినాశ్‌రెడ్డి

పులివెందుల రూరల్, మే 28 (ఆంధ్రజ్యోతి): తెలుగుదేశం పార్టీ కడప జిల్లాలో ఏర్పాటు చేసిన మహానాడులో రాయలసీమ అభివృద్ధిపై ఒక్కమాట మాట్లాడలేదని కడప ఎంపీ వైఎస్ అవినాశ్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం వైసీపీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ మహానాడుపై రాష్ట్ర ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకున్నారన్నారు. మహానాడులో ఆత్మస్తుతి పరనింద తప్ప మరేది లేదన్నారు. వందల కోట్లు ఖర్చుచేసి భారీ సెట్టింగుల వేసి భజన చేసుకున్నారన్నారు. జగన్ జిల్లాలో మహానాడు అంటూ పైశాచిక ఆనందం పొందారన్నారు. బాబు ష్యూరిటీ బాబు గ్యారెంటీ అంటూ హామీలు ఇచ్చారని, వాటికి హ్యాండ్ ఇచ్చారన్నారు. కూటమి ప్రభుత్వంపై ప్రజలలో అసంతృప్తి మొదలైందన్నారు. రాజశేఖర్‌రెడ్డి విగ్రహాల చుట్టూ తోరణాలు కట్టడం అభ్యంతకరరీతిలో జెండాలు ఏర్పాటు చేయడంతో ప్రజల మనోభావాలను దెబ్బతీశాయన్నారు. వైఎస్ విగ్రహాలకు టీడీపీ తోరణాలు కట్టడం సభ్యత కాదన్నారు. వైఎస్ విగ్రహాల చుట్టూ కట్టిన తోరణాలు తొలగించాలని అధికారులకు తెలిపామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ చిన్నప్ప, పట్టణ ఉపాధ్యక్షుడు పార్నపల్లె కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

'తెలుగువారి ఆత్మగౌరవాన్ని చాటిన ఎన్టీఆర్'



సమావేశంలో మాట్లాడుతున్న డీఆర్వో మధుసూదన్‌రావు

రాయచోటి(కలెక్టరేట్), మే 28 (ఆంధ్రజ్యోతి): తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిన వ్యక్తి స్వర్గీయ నందమూరి తారకరామారావు అని, ఆయనకు భారతరత్న ఇవ్వడం తెలుగు వారందరినీ గౌరవించడమేనని జిల్లా డీఆర్వో మధుసూదన్‌రావు పేర్కొన్నారు. బుధవారం రాయచోటి కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాల్‌లో ఎన్టీఆర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్రం వచ్చినప్పుడు తెలుగువారిని గుర్తించేవారు లేరని.. మనల్ని మద్రాసీలని పిలిచేవారని, ఆ దశ నుంచి తెలుగు వారందరికీ గౌరవాన్ని తెచ్చిన వ్యక్తి రామారావు అన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి శివప్రకాశ్‌రెడ్డి మాట్లాడుతూ ఏపీపీఎస్సీ ద్వారా అత్యంత పారదర్శకంగా ఆ నియామకాలు జరగడం ఎన్టీఆర్ వల్లనే సాధ్యమైందన్నారు. సమావేశంలో రాయచోటి తహసీల్దార్ నరసింహకుమార్ కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జిల్లా పోలీసు కార్యాలయంలో....



ఎన్టీఆర్ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న డీఎస్పీ కృష్ణమోహన్

స్వర్గీయ నందమూరి తారకరామారావు జయంతి వేడుకలను బుధవారం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాయచోటి డీఎస్పీ ఎంఆర్ కృష్ణమోహన్ ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు రామారావు అన్నారు. ఎన్టీఆర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని శాంతిభద్రతల పరిరక్షణకు, సమాజ శ్రేయస్సుకు మనమంతా కట్టుబడి ఉండాలన్నారు. కార్యక్రమంలో రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ పెద్దయ్య, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు, పోలీసులు తదితరులు పాల్గొన్నారు

తూకాల్లో తేడాలు వస్తే చర్యలు తప్పవు : డీఎస్‌వో

లక్కిరెడ్డిపల్లె, మే 28 (ఆంధ్రజ్యోతి): రేషన్‌షాపు డీలర్లు ప్రజలకు అందిస్తున్న నిత్యావసర సరుకుల్లో తేడాలు వస్తే కఠిన చర్యలు తప్పవని డీఎస్‌వో రఘురాం పేర్కొన్నారు. బుధవారం లక్కిరెడ్డిపల్లె మండలంలోని కొన్ని షాపులను ఆయన తనిఖీ చేశారు. అనంతరం అన్ని రేషన్‌షాపుల తూనికలను ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ జూన్ 1 నుంచి నిత్యావసర సరుకులు డీలర్ షాపు నుంచే లబ్ధిదారులు తీసుకెళ్లాలన్నారు. చౌకదుకాణ డీలర్ అందుబాటులో ఉండి సకాలంలో నిత్యావసర సరుకులను అందజేయాలన్నారు. కార్యక్రమంలో డీటీ రెడ్డెన్న, ఆర్ఐ రాజేశ్, డీలర్ రాజ్యలక్ష్మి, వీఆర్వో కృష్ణ, శివ తదితరులు పాల్గొన్నారు.

ముగ్గురు ఉపాధ్యాయుల సస్పెన్షన్

రాయచోటిటౌన్, మే 28 (ఆంధ్రజ్యోతి): పదవ తరగతి పరీక్షా ప్రశ్న పత్రాల మూల్యాంకనంలో పొరపాట్లకు కారణమైన ముగ్గురు ఉపాధ్యాయులను సస్పెండ్ చేస్తూ బుధవారం జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ సుబ్రమణ్యం ఉత్తర్వులు జారీ చేశారు. పదవ తరగతి సాంఘీక శాస్త్రం ప్రశ్న పత్రం మార్కులు సరిగ్గా పొందుపర్చకుండా విద్యార్థికి నష్టం కలిగించే విధంగా వ్యవహరించిన చీఫ్ ఎగ్జామినర్, గుర్రకొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు త్రినాధరావు, అసిస్టెంట్ ఎగ్జామినర్‌గా వ్యవహరించిన రామసముద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు మోహన్, స్పెషలిస్ట్‌గా వ్యవహరించిన రాయచోటి మోడల్ స్కూల్ వ్యాయామ ఉపాధ్యాయురాలు రేవతిలను సస్పెండ్ చేస్తూ డీఈవో ఉత్తర్వులు ఇచ్చారు.

మృతిచెందిన యువకుడి నేత్రాలు దానం



విష్ణువర్దన్ (ఫైల్‌ఫొటో)

కొండాపురం, మే 28 (ఆంధ్రజ్యోతి) మండలంలోని చౌటిపల్లె గ్రామానికి చెందిన విష్ణువర్దన్ (24) అనే యువకుడు బుధవారం ఎర్రగుంట్ల సమీపంలో రైలు కింద పడి మృతి చెందాడు. స్థానికంగా నివాసం ఉంటున్న రామసుబ్బయ్య కుమారుడైన ఇతను ఇంటర్ పూర్తిచేసి కంప్యూటర్ నేర్చుకుంటున్నాడు. విష్ణువర్దన్ అకాల మరణంతో తల్లిదండ్రులు బోరున విలపిస్తున్నారు. కాగా ఇతని నేత్రాలు మరొకరికి చూపు ఇవ్వాలని, కడప రిమ్స్‌లో నేత్రాలను దానం చేసి నట్లు అతని బంధువులు తెలిపారు.

మహిళ ఆత్మహత్యాయత్నం

● కాపాడిన పోలీసులు



బోటుసాయంతో మహిళను బయటికి తీసుకొస్తున్న సిబ్బంది

మైలవరం, మే 28 (ఆంధ్రజ్యోతి): ప్రొద్దుటూరుకు చెందిన 45 ఏళ్ల ఓ వివాహిత బుధవారం మైలవరం జలాశయంలో దూకి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. వెంటనే గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఆమెను కాపాడారు. పోలీసుల వివరాల మేరకు... ప్రొద్దుటూరు పట్టణం పాలిటెక్నిక్ కాలేజీ రోడ్డుకు చెందిన వివాహిత భర్త పెరాలసిస్‌తో బాధపడుతుండడం, తన ఇద్దరు కుమారులు చనిపోవడంతో మానసికంగా కృంగిపోయి ఆత్మహత్య చేసుకోవాలనే ఉద్దేశ్యంతో మైలవరంజలాశయం గేట్ల వద్ద దూకింది. ప్రాణభయంతో అక్కడే ఉన్న తాడును పట్టుకుని వేలాడుతూ కేకలు వేసింది. గమనించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారు. వెంటనే అప్రమత్తమైన పోలీసు సిబ్బంది జాలర్ల సహాయంతో ఆమెను కాపాడి ఒడ్డుకు చేర్చారు. అనంతరం పోలీసు స్టేషన్‌కు తీసుకొచ్చి వారి బంధువులను పిలిపించి అప్పగించారు. మైలవరం జలాశయంలో దూకిన మహిళను వెంటనే స్పందించి కాపాడిన పోలీసులకు, జాలర్లకు స్థానికులు అభినందనలు తెలిపారు.

సన్నబియ్యానికి బోనస్ ఇచ్చి రైతులను ఆదుకోవాలి



మాట్లాడుతున్న కందుల మునిరెడ్డి

ప్రొద్దుటూరు టౌన్, మే 28 (ఆంధ్రజ్యోతి): రాయలసీమ ప్రాంతంలో రైతులు సాగు చేస్తున్న సన్న బియ్యానికి ప్రభుత్వం బోనస్ ప్రకటించి ఆదుకోవాలని జిల్లా రైస్‌మిల్లు అసోసియేషన్ అధ్యక్షుడు కందుల మునిరెడ్డి పేర్కొన్నారు. బుధవారం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాయలసీమ ప్రాంతంలో గత కొన్ని సంవత్సరాలుగా కష్టం మిల్లింగ్ రైస్ జరుగకపోవడం వలన సన్నబియ్యం సాగు చేస్తున్న రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే మద్దతు ధర గిట్టుబాటు కాక రైతులు తమ బియ్యాన్ని పక్క రాష్ట్రాల్లో విక్రయించుకుంటున్నారన్నారు. దీంతో రాయలసీమ ప్రాంతంలోని రైస్‌మిల్లుల్లో బియ్యం ఆడించడం పూర్తిగా తగ్గిపోయిందని...మిల్లుల్లో పనిచేసే కార్మికులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఎఫ్‌సీఐ ద్వారా బియ్యం సేకరణ విధానం తొలగించి కస్టం మిల్లింగ్ రైస్ విధానాన్ని అమలు చేయడంతో రైతులకు కష్టాలు ప్రారంభమయ్యాయన్నారు. దీంతో రాయలసీమ ప్రాంతంలో ఉన్న రైస్‌మిల్లులు నెలలో అయిదారు రోజులు మాత్రమే పనిచేస్తున్నాయని వివరించారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే రైస్‌మిల్లులను మూతవేసుకోవాల్సిన పరిస్థితి వస్తుందన్నారు. 2015-16 ప్రాంతంలో రైస్ మిల్లుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కొన్ని ఆదేశాలు జారీ చేసి ఆదుకున్నారని తెలిపారు. తమ ఇబ్బందులపై ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి దృష్టికి తీసుకెళ్లామని.. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, మంత్రి నారా లోకేష్‌లు దృష్టి సారించాలని కోరారు. సమావేశంలో రైస్‌మిల్లు అసోసియేషన్ కోశాధికారి బి.వెంకటేశ్వర్లు, రైస్‌మిల్లుల యజమానులు వెంకటసుబ్బారెడ్డి, రవికుమార్‌రెడ్డి, జయరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

డ్వామా అదనపు పీడీ స్వచ్ఛంద పదవీ విరమణ

కలికిరి, మే 28 (ఆంధ్రజ్యోతి): కడప జిల్లా డ్వామా అదనపు ప్రాజెక్ట్ డైరెక్టరు సి.నాగరత్నమ్మ స్వచ్ఛంద పదవీ విరమణకు అనుమతిస్తూ ప్రభుత్వం బుధవారం ఆదేశాలు జారీ చేసింది. డీఎల్‌డీవోగా వున్న నాగరత్నమ్మ ప్రస్తుతం డెప్యుటేషన్‌పై డ్వామా ఏపీడీగా పనిచేస్తున్నారు. వ్యక్తిగత కారణాల రీత్యా మే 31 తేదీ నాటికి తన స్వచ్ఛంద పదవీ విరమణ కోసం ప్రభుత్వానికి దరఖాస్తు చేశారు. ఆమె దరఖాస్తును పరిశీలించిన ప్రభుత్వం పదవీ విరమణ చేయడానికి అనుమతిస్తూ పంచాయతీరాజ్, గ్రామీణాభి వృద్ధిశాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ కుమార్ బుధ వారం ఆదేశాలు జారీ చేశారు.

పార్టీని నమ్ముకున్న కార్యకర్తలకు న్యాయం చేయాలి

● సెల్‌టవర్ ఎక్కి టీడీపీ నాయకురాలు హల్‌చల్




సెల్‌టవర్ నుంచి మీనాక్షిని సురక్షితంగా దించుతున్నఫైర్ సిబ్బంది

కడప క్రైం, మే 28 (ఆంధ్రజ్యోతి): 20 సంవత్సరాల నుంచి పార్టీ కోసం ఎంతో కష్టపడి పనిచేశామని, పార్టీ అధికారంలోకి వచ్చాక తమను దూరం పెట్టారని టీడీపీ నేత చిప్పగిరి మీనాక్షి బుధవారం ఆవేదన వ్యక్తం చేసింది. తాను గతంలో టీడీపీ మహిళా అధ్యక్షురాలిగా పార్టీ పిలుపునిస్తే ఎన్నో ధర్నాలు, రాస్తారోకోలు చేయడంతో పాటు కేసులు ఎదుర్కొన్నామని... తమకు న్యాయం చేయాలంటూ ఎన్టీఆర్ విగ్రహానికి బుధవారం ఆమె వినతిపత్రం ఇచ్చారు. అనంతరం ఎన్టీఆర్‌సర్కిల్ వద్ద ఉన్న సెల్‌టవర్ పైకి ఎక్కి నిరసన వ్యక్తం చేస్తూ.. ఆత్మహత్యాయత్నం చేసింది. దాదాపు రెండుగంటల పాటు ఈమె సెల్‌టవర్ ఎక్కి హల్‌చల్ చేసింది. కాగా, ఆమె వినతి ప్రతంలో పేర్కొన్న వివరాలిలా... 2024లో కడప ఎమ్మెల్యే మాధవీరెడ్డి గెలిచినప్పటి నుంచి వందలాది మంది కార్యకర్తలను పట్టించుకోవడం లేదని.. దళిత వర్గాలను పార్టీకి దూరం చేసే కుట్ర చేస్తుందని ఆరోపించారు. 20 ఏళ్ల పాటు పార్టీలో పనిచేస్తే తమకు కనీసం మహానాడుకు పిలుపు రాలేదని ఆమె ఫిర్యాదులో పేర్కొంది. పార్టీ పెద్దలు పట్టించుకోకపోతే భవిష్యత్తులో కడపలో పార్టీ ఉనికికే ప్రమాదం అన్నారు. ఇప్పటికైనా పార్టీ కోసం కష్టపడిన తమ లాంటి వారిని గుర్తించి న్యాయం చేయాలని కోరారు. దాదాపు రెండు గంటల పాటు ఆమె సెల్‌టవర్ ఎక్కి పైనే కూర్చుంది. విషయం తెలుసుకున్న వన్‌టౌన్ సీఐ రామక్రిష్ణ, ఎస్ఐలు అమర్‌నాధరెడ్డి, ప్రతాప్‌రెడ్డి, కడప తహసీల్దారు, కడప ఫైర్ అధికారి బస్విరెడ్డి అక్కడికి చేరుకున్నారు. ఆమెకు మైకు ద్వారా నచ్చచెప్పే ప్రయత్నం చేశారు. అటు ఆమె భర్త, కుమార్తె, మరికొందరు ఆమె టవరు నుంచి దిగాలని వేడుకున్నా ఆమె మహానాడులో తమ గోడును వినిపించే అవకాశం కల్పించాలని డిమాండ్ చేసింది. చివరికి వన్‌టౌన్ సీఐ రామక్రిష్ణ మంత్రి లోకేశ్‌తో మాట్లాడించే అవకాశం కల్పిస్తామని నచ్చజెప్పారు. దీంతో ఆమె కిందకు దిగే ప్రయత్నం చేస్తుండగా కడపఫైర్ అధికారులు సెల్‌టవర్ ఎక్కి ఆమెను సురక్షితంగా కిందికు దించి 108 వాహనంలో రిమ్స్‌కు తరలించారు.


తెలుగుదేశం పిలుస్తోంది రా! కదలిరా!!
కడప గడపలో పసుపు పండుగ...
తెలుగు జాతి గుండె నిండుగా...
మహానాడు
2025
ఆంధ్రప్రదేశ్ గౌరవ ముఖ్యమంత్రివర్యులు
తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు
శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి సారధ్యంలో
మరియు
తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రివర్యులు
శ్రీ నారా లోకేష్ గారి పర్యవేక్షణలో
మే 27, 28, 29 తేదీలలో కడప వేదికగా
అంబరాన్నంటే మహానాడు సంబరాలకు విచ్చేయుచున్న
తెలుగుదేశం పార్టీ అభిమానులకు, కార్యకర్తలకు, నాయకులకు
మరియు అతిరథ మహారథులకు
స్వాగతం - సుస్వాగతం..!
మద్దిపట్ల శేషాద్రి నాయుడు
సాఫ్ట్‌వేర్ ఇంజనీర్
మద్దిపట్ల నాగరాజనాయుడు
సర్పంచ్, కె.దొడ్డిపల్లి, కలకడ మండలం


కడపలో ..
మహానాడు
తెలుగువారి ఆత్మగౌరవాన్ని
ప్రపంచానికి చాటిచెప్పిన
యుగపురుషుడు,
తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు
స్వర్గీయ నందమూరి
తారకరామారావు గారికి
102వ జయంతి నీరాజనాలు..
స్ఫూర్తిని నింపే యజ్ఞం..
విజనరీ నేత,
మన ముఖ్యమంత్రి వర్యులు
శ్రీ నారా చంద్రబాబు
నాయుడు గారి
సారథ్యంలో మే 27,28,29వ
తేదీలలో కడపలో
వైభవంగా జరుగుచున్న మహానాడు
పండుగకు విచ్చేయుచున్న తెలుగుదేశం పార్టీ
అతిరథ మహారథులకు తెలుగింటి
ఆడపడుచులకు, నాయకులకు, కార్యకర్తలకు,
అభిమానులకు మా హృదయపూర్వక
స్వాగతం.. సుస్వాగతం
దాసరిపల్లి జయచంద్రా రెడ్డి
B.Tech
తంబళ్ళపల్లె నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్
TELUGU DESAM PARTY

రాచమల్లు చెల్లని రూపాయి

● టీడీపీ మాజీ ఇన్‌చార్జ్ ప్రవీణ్‌రెడ్డి

ప్రొద్దుటూరు, మే 28 (ఆంధ్రజ్యోతి) :ప్రొద్దు టూరు నియోజకవర్గ ప్రజల చేతిలో రాజకీయ సమాధి కాబడ్డ మాజీ ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి చెల్లని రూపాయని టీడీపీ మాజీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి ఎద్దేవా చేశారు. బుధవారం స్థానిక టీడీపీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మా ట్లాడుతూ రాచమల్లు ప్రసాద్‌రెడ్డి కడపలో జరుగుతున్న మహానాడును చూసి జీర్ణించుకో లేకపోతున్నారన్నారు. టీడీపీ నాయకుల కార్యకర్తల ఇంటికి వైసీపీ జెండా కడతానని వ్యాఖ్యానిస్తున్న రాచమల్లు నేనే ఒక్కడిని మీ ఇంటికి వచ్చి టీడీపీ జెండా కడతానని సవాల్ చేశారు. సమావేశంలో టీడీపీ జిల్లా అధికార ప్రతినిది ఆవుల దస్తగిరి , మేరువ మూర్తి, షన్ముఖ పాల్గొన్నారు.

లారీ డ్రైవర్‌కు గాయాలు

ముద్దనూరు మే28(ఆంధ్రజ్యోతి):మండల పరిధి తాడిపత్రి రోడ్డులో బుధవారం ఆగివున్న ట్యాంకర్‌ను వెనుక వైపు లారీ ఢీకొనడంతో డ్రైవర్ ఉమేస్‌కు స్వల్పగాయాలయ్యాయి. అయితే ముందే గమనించిన డ్రైవర్ లారీ నుంచి కింద కు దూకాడంతో స్వల్పగాయాలతో ప్రాణాపాయం నుంచి తప్పించుకున్నారు.

పేదలకు భూములు పంచాలి

పోరుమామిళ్ల, మే 28 (ఆంధ్రజ్యోతి): పేదలకు భూములు పంచాలని సీపీఐ ఏరియా సహాయ కార్యదర్శి పిడుగు మస్తాన్, మండల కార్యదర్శి రవికుమార్ డిమాండ్ చేశారు. బుధవారం చెన్నారెడ్డిపేట గ్రామ సమీపంలోని కొండ ప్రాంతంలో సీపీఐ బృందం పర్యటించింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పుల్లీడు పంచాయతీలోని బొప్పాపురం చెన్నారెడ్డిపేట, పుల్లీడు దళితులకు బంజరు భూములు కేటా యించాలన్నారు. బొప్పాపురంలో 181 సర్వేనెం బరులో ప్రభుత్వ బంజరు భూమి ఉందన్నారు.

మహానాడు దృశ్యాలు





మహానాడులో కుడా చైర్మన్ ముక్కా రూపానందరెడ్డి, అనితా దీప్తి







మహానాడు వేదికలో చమర్తి జగన్‌మోహన్‌రాజు, విక్టరీ చూపుతున్న మహిళలు



సీఎం చంద్రబాబుతో మాట్లాడుతున్న శ్రీనివాసరెడ్డి



వేదిక మీద మంత్రులు కొల్లు రవీంద్ర, టీజీ భరత్, ఎమ్మెల్యే పుత్తా చైతన్య

ట్రిపుల్ ఐటీల్లో ప్రత్యేక కేటగిరీల ధ్రువపత్రాల పరిశీలన

నూజివీడుటౌన్, మే 28 (ఆంధ్రజ్యోతి): రాజీవ్‌గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ అండ్ టెక్నాలజీ పరిధిలోని నాలుగు క్యాంపస్‌లలో ప్రత్యేక కేటగిరీల్లో ట్రిపుల్ ఐటీ అడ్మిషన్లు పొందే విద్యార్థుల ధ్రువపత్రాల పరిశీలన బుధవారం నూజివీడులో నిర్వహించారు. నూజివీడు, ఆర్కే వ్యాలీ, ఒంగోలు, శ్రీకాకుళం క్యాంపస్‌లలో ప్రత్యేక కేటగిరీల్లో ప్రవేశాలకు సంబంధించి మొత్తం 473 మందికి కాల్ లెటర్లు పంపగా 346 మంది విద్యార్థులు సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు హాజరయ్యారు. స్పోర్ట్స్ కోటాలో 320 మందికి కాల్ లెటర్లు పంపగా 227 మంది, క్యాప్ కోటాలో 153 మందికి కాల్ లెటర్లు పంపగా 119 మంది అభ్యర్థులు హాజరైనట్లు ట్రిపుల్ ఐటీ అధికారులు తెలిపారు. ధ్రువపత్రాల పరిశీలనను అసిస్టెంట్ రిజిస్ట్రార్ అర్జున్‌రావు, ప్రొఫెసర్ గోపాలరాజు, ఏవో బండి ప్రసాద్ తదితరులు పర్యవేక్షించారు.

వేటగాళ్లపై పోలీసులకు ఫిర్యాదు

కాశినాయన, మే 28 (ఆంధ్రజ్యోతి): కుందేళ్లు, అడవి పందుల కోసం వేటగాళ్లు విద్యుత్ లాగి ప్రజల ప్రాణాలకు ముప్పుతెస్తున్నారని ఇటుకులపాడు ప్రజలు పోలీసులకు ఫిర్యాదు చేశారు. మంగళవారం రాత్రి వేటగాళ్లు అడవి పందులు, కుందేళ్లకు వేసిన కరెంట్ తీగలు తగిలి అక్కంపేటకు చెందిన చెంచురత్నం అనే యువకుడికి తీవ్ర గాయాలైనట్లు బాధిత కుటుంబీకులు, స్థానికులు తెలిపారు. గతంలో నాయన పల్లె, అక్కంపేట గ్రామ పరిసరాల్లో వేటగాళ్లు పెట్టిన కరెంట్ తీగలు తగిలి ఇరు వురు మృతిచెందారన్నారు. పోలీసులు వేటగాళ్లపైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

31న చలో వరంగల్ కార్యక్రమం

ఖాజీపేట, మే 28 (ఆంధ్రజ్యోతి): చలో వరంగల్ కార్యక్రమాన్ని 31 వ తేదీన నిర్వహిస్తున్నట్లు ఎంఎస్‌పీ జిల్లా కార్యదర్శి జయరాం మాదిగ అన్నారు. బుధవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.

ఎన్టీఆర్‌కు మంత్రి సవిత నివాళి



ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి సవిత

కడప మారుతీనగర్, మే 28 (ఆంధ్రజ్యోతి): టీడీపీ వ్యవస్థాపక అధ్యక్షుడు రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, స్వర్గీయ నందమూరి తారకరామారావు 102వ జయంతి సందర్భంగా జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి సవిత బుధవారం నగర ఎన్టీఆర్ సర్కిల్ వద్ద గల నందమూరి తారక రామారావు విగ్రహానికి పూల మాల వేసి ఘన నివాళులర్పించారు. టీడీపీ రాష్ట్ర నాయకులు హరిప్రసాద్, నాయకులు యాటగిరి రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

దళిత వ్యవసాయ భూములకు ఉచిత బోర్లు వేయించాలి



మంత్రి బాల వీరాంజనేయులుకు వినతిపత్రం ఇస్తున్న దళిత నాయకులు

వేంపల్లె, మే 28 (ఆంధ్రజ్యోతి): దళితుల వ్యవసాయ భూములకు ఉచిత బోర్లు వేయించాలని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి బాలవీరాంజనేయులకు దళిత నాయకులు ఈశ్వరయ్య, యుగంధర్ విజ్ఞప్తి చేశారు. వేంపల్లెకు వచ్చిన మంత్రికి బుధవారం వినతి పత్రం సమర్పించారు. వేంపల్లె నాలుగురోడ్ల కూడలిలో ఎస్సీ వాణిజ్య భూములు ఉన్నాయని, వాటిని పెద్ద రూములుగా చేయించాలని కోరారు. అంబేడ్కర్ భవనం నిర్మాణానికి స్థలం కేటాయించాలని కోరగా చర్యలు తీసుకుంటానని మంత్రి హామీ ఇచ్చినట్లు తెలిపారు.

బదిలీలలో తప్పిదాలను సవరించాలి

● యూటీఎఫ్ వినతి

కడప ఎడ్యుకేషన్, మే 28 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఉపాధ్యాయ బదిలీలు ఒక ప్రహసనంలాగా మారాయని యూటీ ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీరాజా, జిల్లా ప్రధాన కార్యదర్శి పాలెం మహేష్ బాబు పేర్కొన్నారు. బుధవారం ఉదయం కడప జిల్లా విద్యాశాఖాధికారి షేక్ షంషుద్దీన్‌ను కలిసి బదిలీలకు అప్లై చేసుకున్న ఉపాధ్యాయులకు ఆన్‌లైన్‌లో జరిగిన తప్పిదాలను సవరించాలని వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు సీవీ రమణ, ఏజాస్ అహమ్మద్, కార్యవర్గ సభ్యులు గోపీనాథ్, ప్రకాష్‌బాబు, గురుమోహన్, మహబూబ్ బాష, గణేష్‌బాబు, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అన్నదాత సుఖీభవ అర్హుల గుర్తింపు

ముద్దనూరు, మే 28(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అన్నదాత సుఖీభవ కు సంబంధించి అర్హులైన రైతులను గుర్తించినట్లు ఏవో వెంకటకృష్ణారెడ్డి తెలిపారు.మండలంలో 10046 మంది రైతులకు గాను 9819 మందిని అర్హులుగా గుర్తించామన్నారు. 138 మంది రైతులను వివిధ కారణాలతో తిరస్కరించడం జరిగిందన్నారు. త్వరలో ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పథకం నిధులను రైతుల ఖాతాల్లో జమ చేస్తుందన్నారు.

దోమ కాటు-ఆరోగ్యానికి చేటు

సింహాద్రిపురం, మే 28 (ఆంధ్రజ్యోతి): దోమ కాటు ఆరోగ్యానికి చేటు అని బిదినంచెర్ల పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ అయేషా పేర్కొన్నారు. బుధవారం బిదినంచెర్ల గ్రామంలో సీజనల్ వ్యాధులపై అవగాహన, ఫ్రైడే-డ్రైడే ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ అధికారి సిద్ధయ్య, హెచ్‌ఓ సుకుమార్, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

వాల్‌పోస్టర్ల విడుదల

కడప సెవెన్ రోడ్స్, మే 28 (ఆంధ్రజ్యోతి): పట్టణాల్లో రెండు సెంట్లు, గ్రామాల్లో మూడు సెంట్లు ఇంటి స్థలాలు, నిర్మాణానికి రూ.5లక్షలు సహాయం, సూపర్ సిక్స్ పథకాల అమలుకు జూన్ 2న రాష్ట్రవ్యాప్త తహసీల్దార్ కార్యాలయాల వద్ద ఆందోళనపై గోడపత్రాలు విడుదల చేసిన సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జి.ఈశ్వరయ్య బుధవారం స్థానిక సీపీఐకార్యాలయంలో మాట్లాడారు. జూన్ 2న తలపెట్టిన ఆందోళనను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నగర కార్యదర్శి ఎస్.వెంకటశివ, జిల్లా కార్యవర్గ సభ్యులు సి.సుబ్రహ్మణ్యం,జి.వేణుగోపాల్, బాదుల్లా, జి.మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

కడప ఉక్కు పరిశ్రమ నిర్మాణంపై తీర్మానం చేయాలి

కడప సెవెన్ రోడ్స్, మే 28 (ఆంధ్రజ్యోతి): మహానాడులో రాయలసీమ అభివృద్ధి కోసం కడపలో ఉక్కు పరిశ్రమ స్థాపిస్తామని తీర్మాణం చేయాలని ఆర్‌సీపీ రాష్ట్ర కమిటీ సభ్యుడు షేక్ మక్బూల్ బాష ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. గతంలో చంద్రబాబు ఢిల్లీలో కేంద్రంతో మాట్లాడి ఉక్కు పరిశ్రమను తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే స్థాపిస్తామని హామీ ఇచ్చారన్నారు.

'రిమ్స్ సీఐ, ఎస్‌ఐలను సస్పెండ్ చేయాలి'

కడప సెవెన్‌రోడ్స్, మే 28 (ఆంధ్రజ్యోతి): కడప శివానందపురంలో భూమన పిచ్చమ్మ ఇంట్లోకి చొరబడి వారిపై దాడి చేసిన ఘటనలో నామమాత్రపు బెయిలబుల్ సెక్షన్‌లతో కేసు నమోదు చేసిన రిమ్స్ సీఐ సీతారామిరెడ్డి, ఎస్ఐ సుభాష్‌చంద్రబోస్‌పై ప్రభుత్వం కఠిన చర్యలుచేపట్టాలని సీపీఐనగర కార్యదర్శి ఎన్.వెంకటశివ డిమాండ్ చేశారు. బుధశారం సీపీఐ నగర కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈ సమావేశంలో సీపీఐ నాయకులు మల్లికార్జున, నారాయణ పాల్గొన్నారు.

వసతులను పరిశీలించిన హోంమంత్రి



మాట్లాడుతున్న హోంమంత్రి అనిత

చెన్నూరు, మే 28 (ఆంధ్రజ్యోతి): మహానాడు సందర్భంగా కడప నగరానికి వచ్చిన హోంమంత్రి నియోజకవర్గం పాయకరావుపేటకు చెందిన నాయకులు, కార్యకర్తలకు చెన్నూరు హైవేలోని ఎస్‌బీఎస్‌ఆర్ కళ్యాణమండపంలో వసతులు ఏర్పాటు చేశారు. మంగళవారం ఉదయం కడప నగరానికి విచ్చేసిన మంత్రి వంగలపూడి అనిత బుధవారం రాత్రి చెన్నూరుకు వచ్చి వసతులను పరిశీలించారు.

స్టాఫ్ నర్సులను రెగ్యులర్ చేయండి

సీఎంకు వినతి

కడప సెవెన్ రోడ్స్, మే 28 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని కాంట్రాక్ట్ నర్సులను రెగ్యులర్ చేయాలని మహానాడులో ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసి కాంట్రాక్ట్ నర్సులు వినతిపత్రం అందించారు. గత ప్రభుత్వంలో పలుమార్లు వినతిపత్రాలను అందజేసినా తమకు ఫలితం లేదన్నారు. కాంటట్రాక్ట్ స్టాఫ్‌నర్సుల నాయకురాలు కమాల్‌బీ ఇతర నర్సులు పాల్గొన్నారు.

అక్రమ అడ్మిషన్లను అరికట్టాలి

కడప నాగరాజుపేట, మే 28 (ఆంధ్రజ్యోతి): విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా అడ్మిషన్లు చేస్తున్నాయని, వాటిపై చర్యలు తీసుకోవాలని ఆర్‌ఎస్‌ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు డీఎం ఓబులేసుయాదవ్, కార్యవర్గ సభ్యుడు హరి డిమాండ్ చేశారు. బుధవారం కడప ఆర్‌జేడీ శామ్యూల్‌కు వినతిపత్రం ఇచ్చారు.

తెలుగు జాతికి వెలుగు సురవరం

కడప కల్చరల్, మే 28 (ఆంధ్రజ్యోతి): తెలుగుభాషా సాహిత్య సాంస్కృతిక పునరుజ్జీవనానికి అహర్నిశలు కృషి చేసిన సురవరం ప్రతాపరెడ్డి తెలుగుజాతికి వెలుగు అని జిల్లా రచయితల సంఘం అధ్యక్షుడు మూలమల్లికార్జునరెడ్డి కొనియాడారు. సురవరం ప్రతాపరెడ్డి జయంతి సందర్భంగా కడప రెడ్డిసేవా సమితి ఆధ్వర్యంలో బుధవారం స్థానిక రెడ్డిసేవాసమితి ప్రాంగణంలో వేడుకలు నిర్వహించారు. తొలుత ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కడప రెడ్డిసేవా సమితి ప్రధాన కార్యదర్శి లెక్కల కొండారెడ్డి, అధ్యక్షుడు నాగిరెడ్డి, పలువురు సమితి హాస్టల్ విద్యార్థినులు పాల్గొన్నారు.

యోగాతో ఆరోగ్యం పదిలం

వేంపల్లె,మే 28 (ఆంధ్రజ్యోతి): యోగాతో ఆరోగ్యం పదిలమని ఎంపీడీఓ కుళాయమ్మమ తెలిపారు. వేంపల్లెలోని ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం యోగాశిక్షణ ఇచ్చారు.ఉద్యోగులు, ప్రజలు ప్రతి ఒక్కరు యోగా చేసిమానసిక ప్రశాంతత పొందాలని, ఒత్తిడి తగ్గించుకోవాలని సూచించారు. డ్వాక్రా మహిళలు, వెలుగు, ఉపాధి సిబ్బంది యోగా శిక్షణలో పాల్గొన్నారు.

మహిళలు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి



అవగాహన కల్పిస్తున్న వైద్యులు, సిబ్బంది

వేంపల్లె, మే 28 (ఆంధ్రజ్యోతి): రుతుక్రమ సమయంలో మహిళలు వ్యక్తిగత పరిశుభ్రత తప్పక పాటించాలని తాళ్లపల్లె వైద్యాధికారిణి లక్ష్మీప్రియ, హెచ్ఈ షఫీఉన్నీసా తెలిపారు. రాజీవ్‌నగర్ కాలనీలో రుతుక్రమంపై మహిళలకు అవగాహన సమావేశం నిర్వహించారు. బాలికలకు రుతుక్రమంపై అవగాహన కల్పించే బాధ్యత తల్లులదే అని తెలిపారు.

ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు

కడప రూరల్, మే 28(ఆంధ్రజ్యోతి) : జడ్పీ ఆవరణలోని జిల్లా పంచాయతీ వనరుల కేంద్రం(డిపీఆర్‌సీ)లో ఎన్టీఆర్ జయంతి వేడుకలను డీపీఆర్‌సీ ఏవో, ఆంధ్రప్రదేశ్ పంచాయతిరాజ్ మినీస్టీరియల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి బండపల్లి నాగభూషణం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యాలయంలోని ఉద్యోగులు ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డీపీఆర్‌సీ ఉద్యోగులు సురేష్, రాజవర్ధిని, పుల్లారెడ్డి, దేవేంద్రారెడ్డి, ఉత్తమారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వేంపల్లె..: ఎన్టీఆర్ కారణజన్ముడు అని టీడీపీ మైనార్టీ కార్పొరేషన్‌మాజీ డైరెక్టర్ షబ్బీర్ తెలిపారు. వేంపల్లెలోని ఆయన కార్యాలయంలో ఎన్‌టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు రామగంగిరెడ్డి, దేవస్థాన మాజీ చైర్మన్ ఎద్దుల కొండ్రాయుడు, ఎద్దుల శేషారెడ్డి, దేవస్థాన మాజీ సభ్యులు పీవీ రమణ, సంటెన్న, పూల అల్లాబక్షు, గోటూరు నాగభూషణం, భాస్కర్, మహబూబ్ షరీఫ్, గౌస్, కృష్ణయ్య, రజాక్ తదితరులు పాల్గొన్నారు. కాగా వేంపల్లెలో టీడీపీ జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి జయరామిరెడ్డి ఆధ్వర్యంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళుల ర్పించారు. టీడీపీనాయకులు పాల్గొన్నారు.

తులసిరెడ్డి ఆధ్వర్యంలో..: ఎన్టీఆర్ జయంతిని కాంగ్రెస్ నాయకుడు తులసిరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసినివాళుల ర్పించారు. తులసిరెడ్డి సతీమణి అలివేలు, కాంగ్రెస్ నాయకులు సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

కడప మారుతీనగర్..: ఎన్టీఆర్‌ను తెలుగు ప్రేక్షకులు నేటి వరకూ దేవునిగా కొలుస్తున్నారని టీడీపీ సీనియర్ నాయకులడు జి. లక్ష్మీరెడ్డి కొనియాడారు. ఎన్టీఆర్ జయంతిని పురస్కరించుకుని బుధవారం స్థానిక ఎన్టీఆర్ విగ్రహానికి ఆయన పూలమాల వేసి ఘననివాళి అర్పించి మాట్లాడారు. కాగా తిరుగులేని మహానాయకుడు ఎన్టీఆర్ అని టీడీపీ నగర అధ్యక్షుడు సానపురెడ్డి శివకొండారెడ్డి, టీడీపీ రాష్ట్రవాణిజ్య విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సానపురెడ్డి రవిశంకరరెడ్డి కొనియాడారు. ఎన్టీరామారావు జయంతి సందర్భంగా బుధవారం స్థానిక చిన్నచౌకులోని ఎన్టీఆర్ విగ్రహానికి వారు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు చలపతి, నక్కల శివరాం, ప్రేమ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.కాగా ఎన్టీఆర్ జయంతి సందర్భంగా ఆర్టీసీ కార్మిక పరిషత్ జోనల్ నాయకులు పురుషోత్తం ఆధ్వర్యంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి ఘననివాళులర్పించారు.

కడప ఎడ్యుకేషన్..: తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని దేశమంతా వెలుగులీనేలా చేసిన ప్రఖ్యాత నటుడు ఎన్టీఆర్ అని వైవీయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి.పద్మ, ప్రిన్సిపాల్, ప్రొఫెసర్ రఘునాథరెడ్డి అన్నారు. బుధవారం వైవీయులో ఎన్టీఆర్ జయంతిని రాష్ట్ర ఉత్సవంగా నిర్వహించాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యంలో వేడుకలు నిర్వహించారు. ఎన్‌టీఆర్ చిత్రపటానికి వారు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

కడప క్రైం..: తెలుగు ప్రజల కోసం పాలనా పరంగా పలు సామాజిక సంస్కరణలు అమలు చేసిన ఘనత ఎన్టీఆర్‌కు దక్కుతుందని ఎఆర్ అదనపు ఎస్పీ బి.రమణయ్య అన్నారు.

బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఎన్టీఆర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో ఏఆర్ డీఎస్పీ శ్రీనివాసరావు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.




కడప..డీపీఆర్‌సీలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఉద్యోగులు, వేంపల్లెలో ఎన్టీఆర్‌కు నివాళులర్పిస్తున్న దృశ్యం





కడప..ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు,ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న ఏఆర్ అదనపు ఎస్పీ రమణయ్య, ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న పురుషోత్తం

'అపూర్వ' సమ్మేళనం



సింహాద్రిపురం జడ్పీ హైస్కూల్లో కలుసుకున్న 1987-88 పూర్వ విద్యార్థులు

సింహాద్రిపురం, మే 28 (ఆంధ్రజ్యోతి):పదో తరగతి 1987-88 విద్యా సంవత్సరానికి సంబంధించిన విద్యార్థులు కలుసుకున్నారు. సింహాద్రిపురం జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం వారు కలుసుకొని అప్యాయంగాపలుకరించుకొని పాత జ్ఞాపకాలను నెమరువేసుకొని సంతోషంగా గడిపారు. చాలా ఏళ్ల తర్వాత తమస్నేహితులను కలుసుకోవడంతో అప్యాయంగా పలుకరించుకున్నారు. అనంతరం అప్పటి గురువులను విద్యార్థులు కలుసుకొని ఆశీర్వాదాలు పొంది శాలువలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. అనంతరం పాఠశాల ఆవరణలో పూర్వపు విద్యార్థులు, అప్పటి గురువులు సహపంక్తి భోజనం చేశారు.

టీడీపీ కండువాలకు 'మహా'గిరాకీ




కడప రూరల్, మే 28(ఆంధ్రజ్యోతి) : తెలుగుదేశం పార్టీ మూడు రోజుల పాటు ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న మహానాడులో టీడీపీ సింబల్‌తో తయారు చేసిన పార్టీ కండువాలకు, కీచేయిన్లకు, ట్యాగుల విక్రయాలకు భలే గిరాకీ లభించింది. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పార్లమెంట్ నియోజక వర్గాల నుంచి మంగళవారం తొలిరోజున దాదాపు 50 వేల మందికి హాజరుకాగా రెండవరోజు బుధవారం నాడు 70 వేల నుంచి ఒక లక్ష వరకు నాయకులు, ప్రతినిధులు, కార్యకర్తలు హాజరైయ్యారు. అయితే మహాడు సదస్సులో ప్రత్యేకంగా గుర్తింపు రావాలనే సంకల్పంతో కొందరు కార్యకర్తలు కండువాలను కొనుగోలు చేసి ధరించి వెల్లడం పనిగా పెట్టుకొన్నారు. దీంతో ప్రాంగణంలో కొందరు వ్యాపారులు టీడీపీ కండువాలను, ఐడెంటీ కార్డుల ట్యాగులను, కీ చైన్ల వ్యాపారానికి మంచి గిరాకీ లభించింది. సభా ప్రాంగణంలోని రింగ్‌రోడ్డుకు ఇరువైపులా సాగించిన వ్యాపారాలు కార్యకర్తల కొనుగోళ్లతో సద్దీగా కనిపించాయి.

కూలీల పని దినాలు పెంచాలి : ఎంపీడీఓ



బిదినంచెర్లలో ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న ఎంపీడీఓ కృష్ణమూర్తి

సింహాద్రిపురం, మే 28 (ఆంధ్రజ్యోతి): ఉపాధి హామీ పథకంలో కూలీలపని దినాలు పెంచాలని ఎంపీడీఓ కృష్ణమూర్తి సూచించారు. బుధ వారం మండలంలోని బిదినం చెర్ల గ్రామంలో జరుగుతున్న ఉపాధి పనులను ఎంపీడీఓ పరిశీలించారు. కార్యక్రమంలో ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.



ఎన్టీఆర్ సర్కిల్‌లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి 102వ జయంతి సందర్భంగా పూలమాల వేసి నివాళులర్పిస్తున్న టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి వికాస్ హరిక్రిష్ణ



చంద్రబాబునాయుడును గజమాలతో సత్కరిస్తున్న టీడీపీ కడప నగర ఉపాధ్యక్షుడు, ఆడిటర్ లయన్ పి. మన్సూర్ అలీఖాన్

రెండోరోజు గాడిన పడ్డ ట్రాఫిక్

● అనుమతి లేని వాహనాలకు నో పర్మిషన్

కడపక్రైం, మే 28 (ఆంధ్రజ్యోతి): మహానాడు సభా ప్రాంగణానికి నేతలు, కార్యకర్తలు వచ్చేందుకు ఇబ్బందులు లేకుండా పోలీసులు వాహనాలను నియంత్రించారు. అనుమతి ఉన్న వాహనాలను సభా ప్రాంగణం వరకు అనుమతించారు. అక్కడ నుంచి వీఐపీ, వీవీఐపీ పార్కింగ్ స్థలాలకు వాహనాలను పంపించారు. కార్యకర్తలకు సంబంధించిన వాహనాలు జయరాజ్‌గార్డెన్ వద్ద ఉన్న రెండు పార్కింగ్ ప్లేస్‌లకు అనుమతించారు. అక్కడ నుంచి వారు ప్రాంగణానికి నడుచుకుంటూ వచ్చారు. అయితే సభా ప్రాంగణం కానీ, ఇతర చోట ఎలాంటి ఇబ్బందులు లేకుండా పోలీసులు గట్టి చర్యలు చేపట్టారు. మంగళవారం సభాప్రాంగణం వద్ద ట్రాఫిక్ స్తంభించింది. బుధవారం ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసకున్నారు. ట్రాఫిక్‌పై జిల్లా ఎస్పీ ఈజీ అశోక్‌కుమార్ స్వయంగా పాల్గొని వాహనాల రాకపోకలపై సిబ్బందికి దిశా నిర్దేశం చేశారు. దీంతో రోడ్లపై కార్యకర్తలు వచ్చేందుకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకున్నారు. సభా ప్రాంగణం చుట్టూ పార్కింగ్ వాహనాలతో నిండిపోయింది. గురువారం జరగబోయే బహిరంగ సభకు దాదాపు ఐదు లక్షలకు పైగానే నాయకులు, కార్యకర్తలు, అభిమానులు రానున్నట్లు ఆ పార్టీ అంచనా వేస్తోంది. ఇంతమంది జనాలు వస్తే వాహనాల సంఖ్య భారీగా పెరిగే అవకాశాలున్నాయి. దీంతో వాహన పార్కింగ్ వద్ద పోలీసులు అప్రమత్తంగా ఉండి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

పదేళ్లుగా మహానాడుకు...



మహానాడులో అనుచరులతో నాగరాజు నాయుడు

కడపరూరల్, మే 28(ఆంధ్రజ్యోతి): సీఎం చంద్రబాబు స్వగ్రామం నారావారిపల్లె పక్కనే ఉన్న పోటుగన్నూరు గ్రామానికి చెందిన నాగరాజునాయుడు పదేళ్లుగా మహానాడుకు హాజరవుతున్నారు. ఈ క్రమంలో కడపలో జరిగే మహానాడుకు బుధవారం చేరుకున్నారు. ఆయన మాట్లాడుతూ టీడీపీలో క్రియాశీలకంగా ఉంటూ పార్టీ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తున్నానని, తాను ఇటీవల కాలికి శస్త్రచికిత్స చేయించుకున్నట్లు తెలిపారు. అయినప్పటికీ 43వ మహానాడుకు తన అనుచరులతో హాజరయ్యానన్నారు. రాజకీయాల్లో 17 ఏళ్లుగా చంద్రబాబు వెంటే ఉన్నానన్నారు. తన కుమారుడు శ్యామ్‌సుందర్‌రావు ఎన్ఆర్ఐ టీడీపీకి సేవ చేస్తున్నారని తెలిపారు.

డిజిటల్ స్క్రీన్‌పై నేతల ప్రసంగాలు

చెన్నూరు, మే 28 (ఆంధ్రజ్యోతి): మహానాడులో రెండురోజులపాటు జరిగిన నేతల ప్రసంగాలు డిజిటల్ స్క్రీన్‌పై డిస్‌ప్లే చేయడంతో హాజరైన వారంతా హర్షం వ్యక్తం చేశారు. మహానాడు ప్రాంగణంలో సీఎం చంద్రబాబుతో పాటు మంత్రి లోకేశ్, రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు కేంద్ర మంత్రులు డయాస్ మీద ఉన్నారు. అయితే వారు అదే ప్రాంగణంలో దూరంగా కూర్చున్న వారికి సరిగా కనిపించరన్న ముందు చూపుతో నేతలు కూర్చున్న వెనకే రెండు డిజిటల్ స్క్రీన్‌లను ప్రదర్శించడంతో దూరంగా ఉన్న ప్రతిఒక్కరికీ ఏ నాయకుడు మాట్లాడుతున్నారనేది స్పష్టంగా కనిపించింది.

చల్లని వాతావరణం

ప్రాంగణంలో గంటల కొద్దీ కూర్చున్న టీడీపీ నాయకులు, కార్యకర్తలకు ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో ఎలాంటి అసౌకర్యానికి గురికాకుండా చల్లని కూలర్లు ఏర్పాటు చేశారు. ప్రతి గ్యాలరీకి కూలరు ఉండడంతో కార్యక్రమం అయిపోయేంత వరకు వరకు ఎవరూ ఎలాంటి ఇబ్బందులకు లోనుకాలేదు. అలాగే హాజరైన ప్రతి ఒక్కరికీ మహానాడు కమిటీ ఆధ్వర్యంలో చల్లని నీరు, మజ్జిగ ప్యాకెట్లు, స్వీట్లు, మిక్చర్ అందజేశారు.

317 మంది కార్యకర్తల రక్తదానం

మహానాడు కార్యక్రమం జరిగే ప్రాంగణం వద్ద రెండరోజు బుధవారం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో 317 మంది టీడీపీ కార్యకర్తలు రక్తదానం చేశారు. మొదటి రోజు కన్నా రెండోరోజు ఎక్కువ సంఖ్యలో కార్యకర్తలు రక్తదానం చేశారు. మూడోరోజు గురువారం ఇంకా ఎక్కువ మంది కార్యకర్తలు రక్తదానం చేయనున్నారని ఆ శిబిరం నిర్వాహకులు, ప్రోగ్రాం మేనేజరు అలి హైదర్ తెలిపారు.

నాయకులతో.. సామాన్యులు



కడప ఎర్రముక్కపల్లె, మే 28 (ఆంధ్రజ్యోతి): సామాన్యులకు తన అభిమాన నేతలతో ఫొటోలు దిగాలన్న కోర్కె ఉంటుంది. బడా నేతలు ఏదోఒక సందర్భంలో నాయకులను కలుస్తుంటారు. కానీ చోటామోటా నేతలకు ఆ అవకాశం దొరక్క మదనపడుతూ ఉంటారు. కానీ సీకేదిన్నె మండలం పబ్బాపురంలో నిర్వహించిన మహానాడు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్ కార్యక్రమం అభిమానులకు వరంగా మారింది. తమ అభిమాన నాయకుల కటౌట్ల పక్కనే ఫొటోలు దిగే అవకాశం లభించడంతో మురిసిపోయారు.



ప్రతినిధుల సందడి



పార్లమెంట్ కేంద్రాల వద్ద ప్రతినిధుల సందడి

కడపరూరల్, మే 28(ఆంధ్రజ్యోతి):కడప నగరంలో మూడు రోజుల పాటు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్న మహానాడుకు బుధవారం రాష్ట్ర వ్యాప్తంగా ఆయా పార్లమెంట్ నియోజకవర్గాల నుంచి ప్రతినిధులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. ఈ మేరకు మహానాడు ప్రాంగణంలో ఆయా పార్లమెంట్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. వీటితో పాటు హెల్ప్‌డెస్క్, మన టీడీపీ, ఎన్ఆర్ఐ, డిజిటల్ ఆర్మీ రిజిస్ట్రేషన్ కూడా ఏర్పాటుచేశారు. వచ్చిన వారందరూ టీడీపీ సభ్యత్వ నమోదు కార్డులను స్కాన్ చేయించుకోవడంతో పాటు 43వ మహానాడు దిశ ప్రత్యేక సంచిక, మహానాడు సమాచార మెటీరియల్‌తో ప్రతినిధుల సభకు హాజరయ్యారు. కొందరు ప్రతినిధులు ఆయా పార్లమెంట్ కేంద్రాల వద్ద ఒకరినొకరు ముచ్చటించుకుంటూ గ్రూప్ ఫొటోలు తీసుకున్నారు.

బ్రాహ్మణుల సమస్యలు పరిష్కరించాలి

● బ్రాహ్మణ చైతన్య వేదిక జిల్లా నాయకులు

వేంపల్లె, మే 28 (ఆంధ్రజ్యోతి): బ్రాహ్మణుల సమస్యలు పరిష్కరించాలని, బ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు చేసి సంక్షేమ ఫలాలు అందించాలని బ్రాహ్మణ చైతన్య వేదిక జిల్లా నాయకులు ప్రసాదరావు, రఘునాథరావు విజ్ఞప్తి చేశారు. మహానాడు వేదికగా బ్రాహ్మణుల సమస్యలను చర్చించి పరిష్కరించేందుకు చొరవ చూపాలని ఈ మేరకు మహానాడుకు హాజరై వినతిపత్రం సమర్పించినట్లు ప్రసాదరావు తెలిపారు.

రాచమల్లు చెల్లని రూపాయి

● టీడీపీ మాజీ ఇన్‌చార్జ్ ప్రవీణ్‌రెడ్డి

ప్రొద్దుటూరు , మే 28 (ఆంధ్రజ్యోతి) :ప్రొద్దుటూరు నియోజకవర్గ ప్రజల చేతిలో రాజకీయ సమాధి కాబడ్డ మాజీ ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్ రెడ్డి చెల్లని రూపాయని టీడీపీ మాజీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ప్రవీణ్‌కు మార్ రెడ్డి ఎద్దేవా చేశారు. బుధవారం స్థానిక టీడీపీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాచమల్లు ప్రసాద్ రెడ్డి కడపలో జరుగుతున్న మహానాడును చూసి జీర్ణించుకోలేకపోతున్నారన్నారు. టీడీపీ నాయకుల కార్యకర్తల ఇంటికి వైసీపీ జెండా కడతానని వ్యాఖ్యానిస్తున్న రాచమల్లు నేనే ఒక్కడిని మీ ఇంటికి వచ్చి టీడీపీ జెండా కడతానని సవాల్ చేశారు. సమావేశంలో టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి ఆవుల దస్తగిరి , మేరువ మూర్తి షన్ముఖ పాల్గొన్నారు.

లారీ డ్రైవర్‌కు గాయాలు

ముద్దనూరు మే28(ఆంధ్రజ్యోతి):మండల పరిధి తాడిపత్రి రోడ్డులో బుధవారం ఆగివున్న ట్యాంకర్‌ను వెనుక వైపు లారీ ఢీకొనడంతో డ్రైవర్ ఉమేస్‌కు స్వల్పగాయాలయ్యాయి. అయితే ముందే గమనించిన డ్రైవర్ లారీ నుంచి కింద కు దూకాడంతో స్వల్పగాయాలతో ప్రాణాపాయం నుంచి తప్పించుకున్నారు.

పేదలకు భూములు పంచాలి

పోరుమామిళ్ల, మే 28 (ఆంధ్రజ్యోతి): పేదలకు భూములు పంచాలని సీపీఐ ఏరియా సహాయ కార్యదర్శి పిడుగు మస్తాన్, మండల కార్యదర్శి రవికుమార్ డిమాండ్ చేశారు. బుధవారం చెన్నారెడ్డిపేట గ్రామ సమీపంలోని కొండ ప్రాంతంలో సీపీఐ బృందం పర్యటించింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పుల్లీడు పంచాయతీలోని బొప్పాపురం చెన్నారెడ్డిపేట, పుల్లీడు దళితులకు బంజరు భూములు కేటాయించాలన్నారు. బొప్పాపురంలో 181 సర్వేనంబరులో ప్రభుత్వ బంజరు భూమి ఉందన్నారు.

తెలుగువారి ఆరాధ్యుడు ఎన్టీఆర్

● ఘనంగా జయంతి వేడుకలు ●నివాళులర్పించిన టీడీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ఎన్టీఆర్ అభిమానులు



బద్వేలులో ఎన్టీఆర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న టీడీపీ నాయకులు



ఎర్రగుంట్ల పోట్లదుర్తిలో ఎన్టీఆర్ కాంస్య విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న దృశ్యం



జమ్మలమడుగులో ఎన్టీఆర్ చిత్రపటానికి నివాళులర్పించిన అధికారులు, సిబ్బంది

ప్రొద్దుటూరు టౌన్, మే 28 (ఆంధ్రజ్యోతి):తెలుగువారి ఆరాధ్యుడు, టీడీపీ వ్యవస్థాపకుడు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావని వక్తలు పేర్కొన్నారు. ఎన్టీఆర్ 102వ జయంతిని పురష్కరించుకుని నందమూరి యువసేవా సమితి సభ్యులు . బుధవారం పొట్టిపాడు రోడ్డులో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కడపలో జరుగుతున్న మహానాడుకు వారు తరలి వెళ్లారు. నందమూరి యువసేవా సమితి అధ్యక్షుడు గోమేదికం సుదర్శన్, ఉపాధ్యక్షుడు వెంకటసుబ్బయ్య, టీడీపీ లీగల్‌సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గురప్పయాదవ్, జిల్లా తెలుగుయువత కార్యనిర్వాహక కార్యదర్శి రామూనాయుడు, కృష్ణచైతన్యరెడ్డి, సుధాకర్‌యాదవ్ పాల్గొన్నారు.

జమ్మలమడుగులో: జమ్మలమడుగు మున్సిపల్ కార్యాలయంలో బుధవారం ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామావు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ వెంకటరామిరెడ్డి, వారి సిబ్బంది ఎన్టీరామారావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. రాష్ట్రానికి స్వర్గీయ ఎన్టీరామారావు తెలుగుదేశం పార్టీ స్థాపించి ప్రజలకు మంచి పరిపాలన అందించారని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

బద్వేలు/టౌన్‌లో: పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో బుధవారం మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి ఆధ్వర్యంలో ఎన్‌టీఆర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు. కాగా టీడీపీ వ్యవస్థాపక అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 102వ జయంతి సందర్భంగా నెల్లూరురోడ్డులోని ఆయన కాంశ్య విగ్రహానికి నాయీబ్రాహ్మణ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ కొలవలివేణుగోపాల్, మైనారిటీ ఫైనాన్స్ కార్పొ రేషన్ మాజీ డైరెక్టర్ షేక్ మహబూబ్‌బాషా, టీడీపీ సీనియర్ నాయకుడు నాగభూషణం ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించా రు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు బాషా, గంటా వెంకటయ్యయాదవ్, మస్తాన్, రామసుబ్బారెడ్డి పాల్గొన్నారు.

ఎర్రగుంట్లలో: తెలుగు ఆరాధ్య నాటుడు, విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ డాక్టర్ నందమూరి తారక రామారావు 102వ జయంతి వేడుకలు ఎర్రగుంట్ల మండలంలో ఘనంగా నిర్వహించారు. పోట్లదుర్తిలోని ఎన్‌టీఆర్ కాలనీలో ఎన్టీఆర్ కాంస్య విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. అభిమానులకు, కార్యకర్తలకు స్వీట్లు పంపిణీచేశారు. కార్యక్రమంలో సీఎం సురేష్‌నాయుడు, ఎంపీటీసీ పి.శివప్రతాప్‌రెడ్డి, సర్పంచి జి.నరసింహులు, ఉప సర్పంచి రామునాయుడు, వెంకటరమణనాయుడు, రామక్రిష్ణనాయుడు పాల్గొన్నారు. కాగా ఎర్రగుంట్లలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎన్‌టీఆర్ అభిమానులు ఆసుపత్రికి వచ్చిన వారికి పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సంజీవరెడ్డి, రమేష్‌నాయుడు, నాగభూషణ్‌రెడ్డి పాల్గొన్నారు.

ముద్దనూరులో:స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారావు జయంతి సందర్భంగా ఎంపీడీవో ముకుందారెడ్డి ఆధ్వర్యంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. పంచాయతీ ఈవో నరసింహులు, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పోరుమామిళ్లలో: స్థానిక ప్రభుత్వ డిగ్రీకళాశాలలో మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారకరామరావు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. బుధవారం కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ప్రకాశ్‌రావు అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల విద్యార్థులు సిబ్బంది పాల్గొని ఎన్టీఆర్‌కు నివాళులర్పించారు.

మహానాడులో సందడి చేసిన టీడీపీ నాయకులు



ఎంపీ కేసినేని చిన్నిని కలిసిన దువ్వూరు మండల నాయకులు

దువ్వూరు, మే 28 (ఆంధ్రజ్యోతి): కడపలో జరుగుతున్న మహానాడు కార్యక్రమంలో బుధవారం దువ్వూరు మండలం నుంచి పలువురు నాయకులు పాల్గొని సందడి చేశారు. ఈ సందర్భంగా వారికి అందుబాటులో ఉన్న ఎమ్మెల్యేలు, ఎంపీలను కలిశారు. తెలుగుదేశం పార్టీకి ఏకపక్షమైన ఓటర్లు కలిగిన రామాపురం గ్రామం నుంచి రఘునాథనాయుడుతోపాటు ఆ ప్రాంత మాజీ ఎంపీటీసీ లక్షుమయ్య వారి అనుచరులు విజయవాడ ఎంపీ కేసినేని చిన్ని, ఎమ్మెల్యే ఎరుపతినేని శ్రీనివాసరావులను కలిశారు. మండల కన్వీనర్ రమణారెడ్డి, నీటి సంఘం అధ్యక్షుడు కోనేటి హరి వారి అనుచరులతో మహానాడు కార్యక్రమంలో పాల్గొని ఎమ్మెల్యే పుట్టా సుధాకర్‌యాదవ్‌ను కలిశారు. దువ్వూరుకు చెందిన ఆ పార్టీ నాయకుడు మహబూబ్‌షరీఫ్, వారి అనుచరులు, రాష్ట్ర టీడీపీ సీనియర్ నాయకుడు పట్టాభితో కలిసి ముచ్చటించారు.



మహానాడు హాజరైన టీడీపీ నాయకులు

ఖాజీపేటలో: మహానాడు కార్యక్రమానికి మండల పరిధిలోని నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లారు. బుధవారం మహానాడు రెండవ రోజు సందర్భంగా మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్‌యాదవ్ పిలుపుమేరకు మండల పరిధి నుంచి భారీగా తరలి వెళ్లారు. ప్రతి పంచాయతీ నుంచి బస్సు బయల్దేరేందుకు స్థానిక నాయకులు సన్నాహాలు చేశారు. ఈ సందర్భంగా టీడీపీ మండలాధ్యక్షుడు లక్ష్మిరెడ్డి మాట్లాడుతూ మండల పరిధిలోని నాయకులు, కార్యకర్తలు, ప్రజలు భారీగా కడపలో జరిగే మహానాడుకు తరలివెళ్లారన్నారు.



మహానాడులో పాల్గొన్న రైతు సంఘం నేతలు

కలసపాడులో: కడపలో జరుగుతున్న మహానాడు రెండవ రోజు కార్యక్రమంలో బుధవారం కలసపాడు మండలానికి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొని మంత్రులు, టీడీపీ రాష్ట్ర నేతలను, ఎమ్మెల్యేలను కలుసుకున్నారు. కార్యక్రమంలో జిల్లా రైతు సంఘం ఉపాధ్యక్షుడు బాలిరెడ్డి, రమణారెడ్డి, నారాయణరెడ్డి, చిన్నపుల్లారెడ్డి, భూపాల్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, రామయ్య తదితరులు పాల్గొన్నారు.

మహానాడుకు తరలివెళ్లిన ప్రొద్దుటూరు నాయకులు



మహానాడులో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కొండారెడ్డి తదితర నాయకులు

ప్రొద్దుటూరు , మే 28 (ఆంధ్రజ్యోతి) : కడపలో జరుగుతున్న టీడీపీ జాతీయ మహానాడు కార్యక్రమానికి టీడీపీ రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి తన పరివారంతో పెద్దఎత్తున బుధవారం తరలివెళ్లారు. కడపలో జరిగిన మహానాడు డెలిగేట్ సమావేశానికి కొండారెడ్డితో పాటు మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ బచ్చల పుల్లయ్య , మాజీ మున్సిపల్ చైర్మన్ ఆసం రఘురామిరెడ్డి, బచ్చల ప్రతాప్, చీమల రాజశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు. మహానాడులో చేసిన తీర్మానాలు ప్రజా సంక్షేమం కోసమని తెలిపారు.

మహానాడులో రక్తదానం చేసిన టీడీపీ నాయకులు

పోరుమామిళ్ల, మే 28 (ఆంధ్రజ్యోతి): కడపలో జరుగుతున్న మహానాడు కార్యక్రమంలో రంగస ముద్రం టీడీపీ నాయకులు, జిల్లా కార్యవర్గస భ్యులు తిరుమలశెట్టి సుబ్బారావు రక్తదానం చేశా రు. రక్తదానం చేయడం వల్ల ఎంతో మందికి ఆప దలో ఉన్నవారికి అవసరమవుతుందని మహా నాడులో రక్తదానం చేశామన్నారు.

అన్నదాత సుఖీభవ అర్హుల గుర్తింపు

ముద్దనూరు మే28(ఆంధ్రజ్యోతి):రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అన్నదాత సుఖీభవ కు సంబంధించి అర్హులైన రైతులను గుర్తించినట్లు ఏవో వెంకటకృష్ణారెడ్డి తెలిపారు.మండలంలో 10046 మంది రైతులకు గాను 9819 మందిని అర్హులుగా గుర్తించామన్నారు. 138 మంది రైతులను వివిధ కారణాలతో తిరస్కరించడం జరిగిందన్నారు. త్వరలో ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పథకం నిధులను రైతుల ఖాతాల్లో జమ చేస్తుందన్నారు.

సినిమా థియేటర్లను తనిఖీ చేసిన ఆర్డీవో



జమ్మలమడుగులో సినిమా థియేటరును తనిఖీ చేస్తున్న ఆర్డీవో సాయిశ్రీ,

ప్రొద్దుటూరు/జమ్మలమడుగు, మే 28 (ఆంధ్రజ్యోతి) : రాష్ట ప్రభుత్వ నిబంధనల మేరకు సిని మా థియేటర్లలో ధరలు అమలు చేయాలని ఆర్డీవో సాయిశ్రీ సినిమా థియేటర్ల యజమానులను హెచ్చరించారు. బుధవారం పట్టణంలోని ఆరవేటి థియేటర్, అమీర్ థియేటర్, సినీ హబ్ సిని మా థియేటర్లను ఆర్డీవో సాయిశ్రీ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె సినిమా టికెట్ల ధరలను ,తిరుబండారాల ధరలను, సైకిల్‌స్టాండ్ ధరలను అడిగితెలుసుకున్నారు. నిబంధల మేరకే టికెట్ల ధరల తో పాటు అన్ని ధరలు అమలు చేయాలని లేకుంటే సినిమా హాలు మూసేందుకు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆర్డీవో వెంట తహసీల్దారు గంగయ్య ఉన్నారు. డివిజన్ కేంద్రమైన జమ్మలమడుగు పట్టణంలో బుధవారం రాత్రి ఆర్డీవో సాయిశ్రీ సినిమా థియేటర్లను ఆకస్మికంగా తనిఖీ చేపట్టారు. ఆర్డీవో సాయిశ్రీ, తహసీల్దారు శ్రీనివాసరెడ్డి పట్టణంలోని టీఎస్‌ఆర్, టీపీఆర్ సినిమా థియేటర్లను తనిఖీ చేసి అక్కడున్న సమస్యలను ఆరా తీశారు. తనిఖీలో భాగంగా థియేటర్లలో తినుబండారాల ధరలు, పారిశుధ్యం,తదితర విషయాలను ఆర్డీవో పరిశీలించి థియేటర్ యజమానులకు పలు సూచనలు చేశారు.

వేటగాళ్లపై పోలీసులకు ఫిర్యాదు

కాశినాయన మే28(ఆంధ్రజ్యోతి): కుందేళ్ల, అడవి పందుల కోసం వేటగాళ్ల విద్యుత్ లాగి ప్రజల ప్రాణాలకు ముప్పుతెస్తున్నారని ఇటుకులపాడు ప్రజలు పోలీసులకు ఫిర్యాదు చేశారు. మంగళవారం రాత్రి వేటగాళ్ల అడవి పందులు, కుందేళ్లకు వేసిన కరెంట్ తీగలు తగిలి అక్కంపేటకు చెందిన చెంచురత్నం అనే యువకుడికి తీవ్ర గాయాలైనట్లు బాధిత కుటుంబీకులు, స్థానికులు తెలిపారు. గతంలో నాయన పల్లె, అక్కంపేట గ్రామ పరిసరాల్లో వేటగాళ్ల పెట్టిన కరెంట్ తీగలు తగిలి ఇరువురు మృతిచెందారన్నారు. పోలీసులు వేటగాళ్లపైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

31న చలో వరంగల్ కార్యక్రమం

ఖాజీపేట, మే 28 (ఆంధ్రజ్యోతి): చలో వరంగల్ కార్యక్రమాన్ని 31వ తేదీన నిర్వహిస్తున్నట్లు ఎంఎస్‌పీ జిల్లా కార్యదర్శి జయరాంమాదిగ అన్నారు. బుధవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.

మంత్రిని కలిసిన సర్పంచ్ యనమల సుధాకర్



కడపలో మంత్రి కొండపల్లి శ్రీనివాస్‌తో సర్పంచ్ యనమల సుధాకర్

పోరుమామిళ్ల, మే 28 (ఆంధ్రజ్యోతి): ఎస్‌ఆర్‌ఐ సాధికార సంబంధాల శాఖ మంత్రి మంత్రి కొండపల్లి శ్రీనివాసులును పోరుమామిళ్ల సర్పంచ్ యనమల సుధాకర్ మర్యాదపూర్వకంగా కలిశారు. బుధవారం సర్పంచ్ ఆధ్వర్యంలో కడప మహానాడు కార్యక్రమానికి ఆయన తన అనుచరులతో తరలివెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కడపలో మహానాడు కార్యక్రమానికి లక్షలాది మంది జనాలు తరలివస్తున్నా రన్నారు. వైసీపీ చేస్తున్న దుష్ప్రచారాలను తిప్పికొట్టేందుకు అనుసరించా ల్సిన వ్యూహాలపై మహానాడులో వేదికగా చర్చించారన్నారు. 23వేల మంది పార్టీ ప్రతినిధుల సభలో సంస్థాగత నిర్మాణం, విధివిధానాలు, సిద్ధాంతాలు, భవిష్యత్ కార్యాచరణపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దిశ నిర్దేశాలు చేశారన్నారు.

పీఆర్‌సీ అమలుకు ఎమ్మెల్యే ఆది కృషి

జమ్మలమడుగు, మే 28 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రవ్యాప్తంగా ఉన్న డీఏవీ పాఠశాలలో గత నాలుగేళ్లుగా అమలుకాకుండా ఉన్న 11వ పీఆర్‌సీ అమ లుకు కృషి చేసిన జమ్మలమడుగు శాసనసభ్యుడు ఆదినారాయణరెడ్డికి ఉపాధ్యాయ సంఘ నేతలు కృతజ్ఞతలు తెలిపారు. ఉపాధ్యాయుల పీఆర్‌సీ విషయమై సంఘాల నేతలు ఎమ్మెల్యే ఆదితోపాటు ఉపాధ్యాయ సంఘాల గౌరవాధ్యక్షుడు ఒంటేరు శ్రీనివాసులరెడ్డి దృష్టికి తీసుకెళ్లగా వారు సంబంధిత అధికారులతో మాట్లాడి పీఆర్‌సీ అమలు చేసేలా కృషి చేశారన్నారు. బుధవారం ఉదయం ఆ ఫైలును ముందుకెళ్లేలా కృషి చేసినందుకు ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డికి దేవగుడిలో ఉపాధ్యాయులంతా ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

'ప్రభుత్వ భూములను సాగు చేయవద్దు'

చాపాడు, మే 28 (ఆంధ్రజ్యోతి): మండలంలోని వి.రాజుపాళెం గ్రామం వద్ద ఉన్న ప్రభుత్వ భూములను ఎవరు కూడా సాగు చేయవద్దని తహసీల్దారు రమాకుమారి ఆ గ్రామస్థులకు సూచించారు. ఆ గ్రామం వద్ద ఉన్న ప్రభుత్వ భూములను బుధవారం తహసీల్దార్ ఆర్‌ఐ శివశంకర్‌రెడ్డి, సర్వేయర్లు లక్ష్మినారాయణ, శశికళలతో కలిసి పరిశీలించారు. సర్వే నంబర్లు 489/2, 490, 541లు ప్రభుత్వ భూములని వాటికి సంబంధించి ఎవరి వద్దనైనా ఆధారాలు ఉంటే తమకు చూపించాలని కోరారు. మొత్తం 22 ఎకరాలను సర్వే చేసి హద్దులు నిర్ణయించాలని సర్వేయర్లకు ఆదేశించారు. ఈనెల 27న మంగళవారం ఈ భూములకోసం ఆ గ్రామానికి చెందిన నలసింగు కుళాయప్ప, పల్లెం వెంకటరమణ కుటుంబాల మధ్య ఘర్షణ జరుగగా ఎనిమిది మంది గాయపడడం జరిగింది. అందువలన భూములను పరిశీలించినట్లు ఆమె పేర్కొన్నారు.